


# ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 04, అక్టోబర్ 2024 16 పేజీలు


# ధాన్యం కొనుగోళ్లకు.. పటిష్ట ఏర్పాట్లు

## సీఎం రేవంత్‌రెడ్డి

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం ఖరీఫ్ సీజన్ 2024-25కు సంబంధించి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు, డిఎస్సీ సర్టిపికేట్ వెరిఫికేషన్, అపాయింట్మెంట్ ఆర్డర్ల ప్రక్రియపై సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతికుమారి, డిజిపి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అదనపు కలెక్టర్లు డా.పి.శ్రీజ, డి.మధుసూదన్ నాయక్‌లతో కలిసి పాల్గొన్నారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలుకు సంబంధించిన అంశాలను వివరిస్తూ ఉన్నతాధికారులు పవర్‌పాయింట్ ప్రజేంటేషన్ ఇచ్చారు. ధాన్యం కొనుగోలులో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలు సన్నరకం ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ తదితర అంశాలను వివరించారు.

- ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సీరియల్ నెంబర్ కేటాయించాలి
- సన్న,దొడ్డు రకాల ధాన్యానికి వేరు వేరు కేంద్రాలు
- ధాన్యం కొనుగోలు చేసిన 48గంటల వ్యవధిలో రైతులకు చెల్లింపులు
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్‌లు ప్రతిరోజు తనిఖీ చేయాలి
- దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి చేయాలి
- ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు, డిఎస్సీ సర్టిఫికేట్ వెరిఫికేషన్, అపాయింట్మెంట్ ఆర్డర్ల ప్రక్రియపై కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం






2వ పేజీలో...


సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లాలో పటిష్ట కార్యచరణ తీసుకోవాలన్నారు. 7వేలకు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసుకుం టున్నామన్నారు. గతానికి భిన్నంగా ఈ సీజన్ నుంచి సన్నరకం, దొడ్డురకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కౌంటర్లు, కాంటాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సీరియల్ నెంబర్ ఏర్పాటు చేయాలని,

# రిఫైనరీ సాధనకు కదలనున్న.. రైతాంగం

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

ఎంతవరకూ నిజమో తెలియదు గానీ.,ఉమ్మడి ఖమ్మం జిల్లాల సరిహద్దులో ఒక ప్రధాన ప్రదేశంలో ప్రైవేటు భాగస్వామ్యంలో "పామాయిల్ రిఫైనరి" రాబోతున్నట్లు వస్తున్న వార్తలు సగటు రైతుని ఆలోచనల్లోకి నెట్టేస్తున్నాయి. గడచిన మూడేళ్ళుగా ఈ అంశం చాలా ప్రాధాన్యతను సంతరించుకుని ఉన్న విషయం అందరికీ తెలిసిందే. అశ్వారావుపేట-దమ్మపేట మండలాల్లో అధునాతన పామాయిల్ ప్రాసెసింగ్ యూనిట్లుండటం,

- ప్రైవేటుకి అవకాశమివ్వొద్దంటూ విజ్ఞప్తులు
- రాజకీయపార్టీలన్నీ ఇదే ఎజెండా తీసుకోవాలని పిలుపు
- ఎంఎల్ఎ జారె మౌనంపై సందిగ్ధం




8వ పేజీలో...


# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు పటిష్టచర్యలు

హాస్టళ్లలో పారిశుద్ధ్య నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్




8వ పేజీలో...


# ధ్రువపత్రాల పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**కొత్తగూడెం ప్రభాతవార్త:** డీఎస్సీ 2024 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన సమర్థవంతంగా నిర్వహించాలని, అభ్యర్థులకు ఎటువంటి సందేహాలు ఉన్న తక్షణమే నివృత్తి చేస్తూ సానుకూల వాతావరణంలో పరిశీలన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్




2వ పేజీలో...

# ధాన్యం కొనుగోలుకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

రైస్‌మిల్లులకు తరలించే ధాన్యం బస్తాలపై ఆ సీరియల్ నెంబర్ వేయాలన్నారు. సన్నరకం ధాన్యం బస్తాలపై తప్పనిసరిగా సీరియల్ నెంబర్ ఉండాలని సీఎం తెలిపారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గోనె సంచులు అందుబాటులో ఉండేలా కమీషనర్ చర్యలు తీసుకోవాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడిచిపోకుండా టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులలో ప్రచారం కల్పించాలని, అదే విధంగా సన్నరకం దాన్యం గుర్తింపు పక్కాగా జరిగేలా చూడాలన్నారు. బస్తాలలో నింపిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలని, ప్రతిరోజు పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోలులో వచ్చే ఇబ్బందుల పరిష్కారంకోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఇతర రాష్ట్రాల నుంచి మన వద్దకు ధాన్యం రాకుండా చూడాలన్నారు. తాళ్లు, తరుగు అంశంలో అవకతవకలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారులు ప్రతి రోజు కలెక్టర్లతో కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షించాలన్నారు. సీఎంఓ అధికారులు సైతం నిరంతరం ధాన్యం కొనుగోలును పరిశీలించాలని, రెగ్యులర్‌గా నివేదికలు అందించాలన్నారు. వాతావరణశాఖతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని,వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు అవసరమైన సూచనలు ముందుస్తుగానే అందజేయాలని, ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలని సీఎం తెలిపారు. 11652 టీచర్ల భర్తీకోసం డిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి విజయవంతంగా పరీక్షలు నిర్వహించి 1:3 క్రింద ఎంపిక చేసి ఫలితాలు ప్రకటించామని, ఇప్పటి వరకు 9090 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లు వెరిఫికేషన్ జరిగిందన్నారు. 2 రోజుల్లో సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి కావాలని, జిల్లా కలెక్టర్లు దీనిని ప్రాధాన్యత అంశంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందన్నారు. దొడ్డురకం ధాన్యానికి ప్రపంచంలో డిమాండ్ తగ్గిపోతుందని, కేంద్ర ప్రభుత్వం కూడా కొనుగోలు తగ్గించిందని అన్నారు. ప్రజలకు అందించే రేషన్ బియ్యం అక్రమ రవాణా దుర్వినియోగాలను అరికట్టేందుకు జనవరి నుంచి సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. సన్నరకం దాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ వ్యాప్తంగా 60శాతం మేర సన్నరకం ధాన్యంసాగు చేశారని, ప్రభుత్వం 91లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనాతో చర్యలు తీసుకుంటుందని దాదాపు 47లక్షల మెట్రిక్ టన్నుల సన్నవడ్లను కొనుగోలు చేయబోతున్నామని అన్నారు. జిల్లా స్థాయిలో అవసరాల మేరకు నూతన కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ద ప్రాతిపదికన ఏర్పాటు చేయాలన్నారు. దొడ్డురకం ధాన్యం, సన్నరకం ధాన్యంకొనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. మిల్లర్ల వద్ద ఎటువంటి ధాన్యం కోతలు జరగవద్దన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం భద్రపరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్‌నెంబర్‌తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా రాష్ట్ర సరిహద్దు వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అధికారులతో మాట్లాడుతూ ప్రతి కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాల్లో సాగు చేసిన ధాన్యం వివరాలు వ్యవసాయ శాఖ నుంచి తీసుకొని దానికి తగిన విధంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో 236 కొనుగోలు కేంద్రాలు ప్రతిపాదించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో అవసరాలను పరిశీలించి మరిన్ని కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ వారం రోజుల్లో సిద్ధం చేయాలన్నారు. సన్నరకం ధాన్యం వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతు విస్తీర్ణంలో సాగు చేసిన సన్నరకం, వచ్చిన దిగుబడి మొదలగు వివరాలను ధృవీకరించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే షెడ్యూల్ ప్రకారం అవసరమైన ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేయాలన్నారు. హార్వెస్టర్ తప్పనిసరిగా పాన్ పెట్టి వాడాలని దీనిని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పరిశీలించాలన్నారు. అవసరమైన మేర టార్పాలిన్లు కేంద్రం వద్ద అందుబాటులో ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద 3 రోజులకు అవసరమైన మేర గన్నీ సంచులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు.రవాణా కాంట్రాక్ట్ ప్రకారం వాహనాలు కొనుగోలు కేంద్రాల వద్ద షెడ్యూల్ కావాలన్నారు. అంతరాష్ట్ర చెక్‌పోస్టులు అప్రమత్తం కావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రావద్దన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి సమస్యలు తెలిపేందుకు జిల్లాలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశామని, 1077 టోల్ ఫ్రీనెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ఫిర్యాదులు సమస్యలకు 1077 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని సూచిస్తూ ప్లెక్సీ ఏర్పాటు ఉండాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి ప్రసాదరావు, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పక్కా కార్యాచరణతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు : సీఎం రేవంత్ రెడ్డి

**-ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్లు ప్రతిరోజు తనిఖీ చేయాలి**

**-జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష**



కొత్తగూడెం ప్రభాతవార్త:

పక్కా కార్యాచరణతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024 సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు, డీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్, అపాయింట్మెంట్ ఆర్డర్ల ప్రక్రియపై సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతికుమారి, డిజిపి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలని, ప్రతి రోజు పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలులో వచ్చే ఇబ్బందులు పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. రాష్ట్ర బార్డర్ల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఇతర జిల్లాల నుంచి మన వద్దకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారులు ప్రతిరోజు కలెక్టర్లతో కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భద్రాచలం ఆర్డీవో కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్రువపత్రాల పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

జితేష్ వి.పాటిల్ సూచించారు. స్థానిక సింగరేని ఉన్నత పాఠశాలలో డీఎస్సీ 2024కు 1:3 నిష్పత్తిలో ఎన్నికైన అభ్యర్థుల ధ్రువపత్రాలన పరిశీలన సరళిని పరిశీలించిన కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారికి పలు సూచనలు చేశారు. ధ్రువపత్రాల పరిశీలన ఐదవ తేదీ కల్లా పూర్తి కావాలని ఉన్నందున మరికొంతమంది సిబ్బందిని నియమించుకొని పరిశీలనా ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే అభ్యర్థులకు గాని పరిశీలకులకు గాని ఎటువంటి సందేహాలు వచ్చినా వెంటనే రాష్ట్ర అధికారులతో సమన్వయం చేసుకొని సందేహాన్ని నివృత్తిని చేసుకొని ఎటువంటి దోషాలకు తావు లేకుండా పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. అభ్యర్థులతో మాట్లాడుతూ.. ఎటువంటి ఆందోళనకు గురికాకుండా ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేయించుకొని వెళ్లాలని తెలిపారు. అనంతరం వివిధ కౌంటర్లలో రూపొందించి పరిశీలిస్తున్న సిబ్బందితో మాట్లాడి పరిశీలనా సరళిని తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చిన అభ్యర్థులకు సరైన మార్గదర్శకత్వం వహిస్తూ పరిశీలన ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహిస్తున్న విద్యాశాఖను అభినందించారు.

## పెద్దమ్మతల్లి గుడి పూజల్లో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ టౌన్ ప్రభాతవార్త:

పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాథపురం శ్రీ కనకదుర్గ దేవాలయం(పెద్దమ్మతల్లి గుడిలో) శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా గురువారం ప్రారంభ పూజల్లో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయం కార్యనిర్వాహణాధికారి ఎన్.రజనీకుమారి ఆధ్వర్యంలో పూజారులు కొత్వాలను పూలమాల, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు బరిపటి వాసుదేవరావు, పెద్దమ్మతల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్లు ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, చింతా నాగరాజు, గంధం వెంగళరావు, కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న రాంమోహన్‌రెడ్డి

పాల్వంచ టౌన్ ప్రభాతవార్త:

పాల్వంచ స్థానిక ఒడ్డు గూడెం చెందిన సలీం వృత్తి రీత్యా ఆటోడ్రైవర్ రోజువారీగానే ఆటో తోలుకుంటూ వెళ్తుండగా ఉదయం అల్లరి సెంటర్ నందు తన పరుసు పారేసుకున్నడు. అదే సమయంలో అటుగా వాకింక్‌కి వెళ్తున్న స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ అడ్వైసర్ రాంమోహన్ రెడ్డికి దొరికింది. అతనే వెంటనే ఒడ్డుగూడెం అనగానే ఖాసిం, రసుల్‌కి సమాచారం అందించగానే వెంటనే ఒడ్డుగూడెం ఉంటున్న రసుల్ సలీం ఇంటి వద్దకు వెళ్లి సలీం వాళ్ల అమ్మకి చెప్పగానే అప్పటికే పరుసు పోయ్యిందని లబో దబో మని ఏడుస్తు ఉండగా రసుల్ ఈ మాట చెప్పగానే ఆమె ఎంతో సంతోషపడింది. సలీంని స్థానిక పూర్ణ హోటల్ నందు పిలిపించి అతని పరుసులో ఏటిఎం కార్డులు మూడు, డబ్బులు కొద్దిగా ఉన్నందున రెడ్డి, ఖాసిం, రసుల్ వీరి ముగ్గురి ఆధ్వర్యంలో పరుసును సలీంకి అప్పగించారు. వీరిని పలువురు అభినందించారు.

## అంబులెన్స్‌లో గర్భిణీకు ప్రసవం

లక్ష్మీదేవిపల్లి ప్రభాతవార్త:



లక్ష్మీదేవి మండలం చింతకుంట గ్రామంకు చెందిన జారా సుజాత భర్త జారా సంపత్ బుధవారం సుజాతకు పురిటి నొప్పులు రావడంతో ఆశా వర్కర్ సరిత హుటాహుటిన 108కి ఫోన్ చేయగా జూలూరుపాడు 108 సిబ్బంది వారు అక్కడికి చేరుకొని 108 అంబులెన్స్‌లో తీసుకొస్తుండగా మార్గమధ్యలో రేగళ్ల దగ్గర నొప్పులు ఎక్కువ అవ్వటంతో ఈఎంటీ రవి పైలెట్ సంతోష్ సహాయంతో సుజాతకు 108 అంబులెన్స్‌లో డెలివరీ చేశారు. పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. వారిని 108 సిబ్బంది ఎంసిహెచ్ రామవరంకు వైద్య సేవల నిమిత్తం తరలించారు.

## గిరిజన కుటుంబాల కుల

# బహిష్కరణపై " కదలిన యంత్రాంగం "

**కొమరం భీం కాలనీలో విచారించిన పోలీసు, రెవెన్యూ అధికారులు**

**ఎనిమిది మందిపై కేసులు నమోదు చేసిన పోలీసులు**

**వార్త కథనానికి స్పందన**



*సత్తుపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త:*
శాస్త్ర, సాంకేతిక రాంగాల్లో అభివృద్ధి చెందుతున్న నేటి యుగంలో సభ్య సమాజం తల వంచుకునేలా గ్రామంలో కలిఇస మెలసి ఉంటున్న ఒకే జాతికి చెందిన వారిని కొందరు పెద్దల మాటున కుల బహిష్కరణ చేసిన సంఘటన వార్త దినపత్రికలో గురువారం ప్రచురిచండంతో జిల్లా వ్యాప్తంగా సంచలనం కలిగించింది. సత్తుపల్లి మండలం, గంగారం గ్రామ సమీప కొమరం భీం కాలనీకి చెందిన గిరజనుల ఉమ్మడి భూమి విషయమై వారసత్వ వాటాలు అడిగినందుకు ఎనిమిది గిరిజన కుటుంబాలను పెద్దలు కుల బహిష్కరణ చేశారని, చేసేదేమీ లేక పోలీసులకు పెద్దలపై ఫిర్యాదు చేసి తమకు జరిగిన అన్యాయాన్ని బాధిత గిరిజనులు ప్రభాతవార్తకు వివరించడం జరిగింది. కుల బహిష్కరణకు గురైన గిరిజన కుటుంబాల బాధలను వార్త దినపత్రికలో "ఎనిమిది గిరిజన కుటుంబాల కుల బహిష్కరణ," భయం గుప్పెట్లో బ్రతుకుతున్న గిరిజనులు అనే అనే శీర్షికలతో వార్త దినపత్రికలో ప్రచురితమవడం జరిగింది. దీనికి అధికార యంత్రాగం స్పందించి సత్తుపల్లి సిఐ టి కిరణ్, తహల్దార్ యోగీశ్వరరావు గురువారం మండల పరిధిలోని గంగారం సమీప కొమరం భీం కాలనీకి తమ శాఖల సిబ్బందిని పంపించి పై రెండు శాఖల అధికారులు కాలనీలో సమగ్ర విచరాణ చేపట్టినట్లు పై అధికారులు తెలిపారు. పూర్వం ప్రభుత్వం ఉమ్మడి కుటుంబాలకు ఇచ్చిన 125 ఎకరాల భూమిలో నాడు మా తాత, ముత్తాతలు కలిసి సాగు చేసుకున్నారని, వారు మరణించడంతో తాము వారసులుగా ఉన్నామని, ఆ భూమిలో మాకు పూర్తి హక్కులున్నాయని అడగడంతో మమ్ముల్ని గ్రామ కులబహిష్కరణ చేస్తున్నామని గ్రామ పెద్దలు హుకుంజారీ చేసి పిల్లా, జల్లా, వృధ్ధులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సోయం నాగవేణి, బి. దివ్య, ఊకె కృష్ణకుమారి, కృష్ణవేణి, సోయం పుష్ప, సోయం సౌందర్య తదితర బాధిత గిరిజనులు కాలనీకి విచారణకు వచ్చిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎస్కె.జానిమియా, హెడ్ కానిస్టేబుల్ చెన్నారావు అధికారులు ముందు తమ ఆవేధనను వ్యక్తం చేశారు. విచారణకు వెళ్లిన అధికారులకు కుల బహిష్కరణకు కారుకులైన 8 మంది పెద్దలులేకపోవడంతో కాలనీలో ఉన్న కొందరు గిరిజనులను కుల బహిష్కరణ తదితర వివరాలను సమగ్రంగా విచారణ జరిపినట్లు తెలిసింది.

**8 మందిపై కేసు నమోదు సీఐ :**

మండల పరిదిలోని గ్రామ సమీప కొమరం భీం కాలనీలో పెద్దల ముసుగులో తోటి గిరిజనుల కుటుంబాలను గ్రామంలో కుల బమిష్కరణ చేశారని, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఎనిమిది మంది గిరిజనులపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు సిఐ టి . కిరణ్ తెలిపారు.

# సీపీఎం పార్టీ నూతన శాఖ నాయకత్వం ఎన్నిక

**కొత్తగూడెం టౌన్,ప్రభాతవార్త:**
గత కొన్ని రోజులుగా జరుగుతున్న సీపీఎం మహాసభల సందర్భంగా స్తానిక బస్తీల్లో బహిరంగ సభలను నిర్వహించి, గత మూడు సంవత్సరాల కాలంలో జరిగిన ప్రజా పోరాటాలను సమీక్ష చేసుకొని నూతన కర్తవ్యాన్ని తీసుకొని, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజే రమేష్, పట్టణ కార్యదర్శి లిక్కీ బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు. బీఎస్పీ రాష్ట్ర నాయకులు ఎర్ర కామేష్ పాల్గొని మద్దతు తెలిపి ఈ పోరాటానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



# నెంబర్ ప్లేట్‌లేని వాహనాలు, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ ఉపేక్షించేది లేదు

**-ట్రాఫిక్ ఎస్సై నరేష్**

**కొత్తగూడెం క్రైం,ప్రభాతవార్త:**
ఎవరైనా వాహనదారులు నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపిన, సెల్ఫోన్ మాట్లాడుతూ విచ్చల విడిగా రోడ్లపై వాహనాలను నడుపుతూ ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిపై ఇక ఉపేక్షించేది లేదని కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ కే.నరేష్ హెచ్చరించారు. గురువారం కొత్తగూడెంలోని స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనను పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులందరూ నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే తప్పనిసరిగా జరిమానా విధిస్తామని, ఈ విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై జరిగిన దాడికి న్యాయవాదుల నిరసన




**కొత్తగూడెం క్రైం,ప్రభాతవార్త:**
సిటీ సివిల్ కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్న అడ్వకేట్ ఖలీల్‌ని మదన్నపేట్ పోలీస్‌ల దాడిలో గాయపడ్డారని, అందుకు నిరసగా న్యాయవాదుల ప్రెసిడెంట్ లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, కార్యదర్శి ఎంఎస్ఆర్ రవిచంద్ర, క్రీడల కార్యదర్శి దూదిపాల రవికుమార్‌ల ఆధ్వర్యంలో పోలీసుల దాడిని తీవ్రంగా ఖండించారు. వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ ఆక్ట్‌ను వెంటనే అమలు చేయాలని కోరుతూ చేయని పక్షంలో అన్ని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నిరసనలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# సత్తుపల్లిలో ప్రారంభమైన డిజిటల్ కార్డు ఇంటింట కుటుంబ సర్వే తొలి రోజు 66 ఇళ్లు సర్వే పూర్తి



*సత్తుపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త:*
సత్తుపల్లి నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఒక రాష్ట్రం, ఒక కార్డు అనే నినాదం కింద పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన సత్తుపల్లి పట్టణంలోని 22 వార్డు, కల్లూరు మండలంలోని వాచ్యానాయక్ తండా, గురువారం నుండి ఇంటింట కుటుంబ సర్వేను అధికారులు ప్రారంభించారు. ఈ డిజిటల్ కార్డు పథకం కింద పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన పై రెండు గ్రామాల్లో కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎల్ రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల అధికారుల బృంధం పాల్గొని ఇంటింట సర్వే కార్యక్రమాన్ని తొలి రోజు ప్రారంభించారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఈ ప్రాజెక్టు కింద ఎంపికైన 22 వ వార్డులో మొత్తం 200 కుటుంబాలు ఉండగా, తొలి రోజు 66 ఇళ్లను పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.రవిబాబు తెలిపారు. ఈ సర్వేలో ప్రతి ఇంటికి కుటుంబ యజమాని, కుటుంబంలో ఉన్న వ్యక్తుల యొక్క ఆధార్ కార్డు, వారి యొక్క యవస్సు, ఫోన్ నంబర్లను మండల టీమ్ అధికారులు ఎకరిస్తున్నారు. తొలి రోజు పట్టణంలో ప్రారంభించిన ఇంటింట సర్వే కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో రాజేందర్ గౌడ్, ఎంఆర్వో యోగీశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రవిబాబు,ఎండివో సీహెచ్.నాగేశ్వరరావు, ఎంపివో టి. కృష్ణ, ఆర్ఐ ఎస్కె. జానిమియా, మున్సిపల్ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రారంభమైన డిజిటల్ కార్డు సర్వే

**-కుటుంబ వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి**

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**లక్ష్మీదేవి పల్లి ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియ గురువారం జిల్లాలో ప్రారంభమైంది. డిజిటల్ కార్డు సర్వేలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో విస్తృతంగా పర్యటించి సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుటుంబ డిజిటల్ కార్డు జారీ చేసేందుకు పైలెట్ ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో ఏడు గ్రామాలు, మూడు మున్సిపాలిటీలలోని వార్డులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ సర్వేలో కుటుంబ సభ్యుల పేర్లు, పుట్టిన తేదీ, యజమానితో గల సంబంధం తదితర వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని అధికారులకు తెలిపారు. కుటుంబ సభ్యుల అనుమతితో గ్రూప్ ఫోటో పొందుపరచాలని కలెక్టర్ తెలిపారు. సర్వేలో భాగంగా ఎటువంటి సందేహాలు ఉన్న వెంటనే తమ దృష్టికి తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ సర్వేలో అదనపు కలెక్టర్‌లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసిల్దార్‌లు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# అమ్మవార్ల ఆగమనం ..!

**-భద్రాద్రి పట్టణవ్యాప్తంగా వెలసిన అమ్మవార్ల మండపాలు**

**-భవాని మాలను స్వీకరించిన పలువురు భక్తులు**

**-వైభవంగా ప్రారంభమైన శ్రీదేవీనవరాత్రి మహోత్సవాలు**

**-అమ్మవార్ల సేవలో తరించిన ప్రముఖులు**







*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలో గురువారం శ్రీదేవీనవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పలు వీధుల్లో, కాలనీలలో ప్రత్యేక మండపాలను అలంకరించి శ్రీకనకదుర్గ, శ్రీసరస్వతి అమ్మవార్ల విగ్రహాలను ప్రతిష్టించి అమ్మవార్లను అవాహనం చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా అమ్మవార్లకు డప్పుచప్పుళ్ళు, బాణాసంచాల నడుమ ఘనస్వాగతం పలికారు. అదేవిధంగా పలువురు భక్తులు భవాని మాలను స్వీకరించి అమ్మవారి సేవలో తరించారు. మండపాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పాతమార్కెట్, శాంతినగర్, అశోక్‌నగర్, ఆదర్శనగర్, రామాలయం ఏరియా కాలనీలలో అమ్మవారి మండపాలను ఏర్పాటు చేశారు. పాతమార్కెట్‌లోని వర్తకసంఘం ఆధ్వర్యంలో శ్రీకనకదుర్గ అమ్మవారిని ప్రతిష్టించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా రామాలయం సమీపంలోని బ్రాహ్మణవీధిలో శ్రీసరస్వతిదేవి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించగా అమ్మవారి ఆదిలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శాంతినగర్ కాలనీలో కొలువై ఉన్న శ్రీలలితా పరమేశ్వరి ఆలయంలో శ్రీదేవి నవరాత్రుల సందర్భంగా మొదటి రోజు శ్రీబాలాత్రిపుర సుందరి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం అమ్మవారి మండపాల వద్ద మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మలను పేర్చి అమ్మవారి ముందు పూజలు చేసి ఆటపాటలతో అలరించారు.

## సీసీ రోడ్ల శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం మండలంలోని వివిధ కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు పనులకు గురువారం స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. ముందుగా శాంతినగర్, సుభాష్‌నగర్, అశోక్‌నగర్ కొత్తకాలనీ, ఏఎస్ఆర్ కాలనీ, ఆదర్శనగర్ కాలనీ, అభయ ఆంజనేయ స్వామి ఎదురుగా డ్రైనేజీ, కాలనీలో రహదారి లేక ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వారి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు రోడ్లు, డ్రైనేజీలకు సంబందించిన అధికారులతో మాట్లాడి నిధులను మంజూరు చేయించారు. అట్టి పనులకు గురువారం కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు కాలనీ వాసులు బ్రహ్మరథం పట్టారు. అదేవిధంగా అశోక్‌నగర్ కాలనీలో కరెంటు స్థంబాలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుపగా అధికారులతో మాట్లాడి కరెంటు స్థంబాలు వేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ బోగాల శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్, ఎం.డీ.నవాబ్, అరికెల తిరుపతిరావు, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, చుక్క సుధాకర్, మామిడి పుల్లారెడ్డి, భీమవరపు వెంకట్‌రెడ్డి, చేగొండి శ్రీనివాస్, దుద్దుకూరి సాయిబాబా, ఒగ్గె రమణ, కాపుల శ్రీను, రసమళ్ళ రాము, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, అవునూరి దుర్గాప్రసాద్, కొప్పుల రాజా, జామిర్, మహిళలు గంగాభారతి, లక్ష్మీకాంతం, కాసింబీ, సాయికుమారి పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ కార్మికులకు పర్మినెంట్ చేయాలి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికుల మొదటి శాఖ మహాసభను ప్రారంభిస్తూ సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కే.బ్రహ్మాచారి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాష్ట్రంలో లక్షలాది మంది కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు అభద్రత భావంతో పనిచేస్తున్నారని, ఎప్పుడు ఎవరి ఉద్యోగం ఊడుతుందో తెలియని పరిస్థితుల్లో ఉన్నారని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులనే వారే లేకుండా అందరిని పర్మినెంట్ చేస్తానని చెప్పినందున ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేసి వారందరికి భరోసా కల్పించాలని అన్నారు. అనంతరం జరిగిన మహాసభలో పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ అందరికి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. అనంతనం నూతన శాఖ కార్యదర్శిగా అబ్బా రామాను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎం.బీ.నర్సారెడ్డి, నకిరికంటి నాగరాజు, పార్టీ సభ్యులు కృష్ణ, నరసింహారావు, రమణ, అంజలి, గీత, కుమారి, వెంకటరమణ, మెహబూబ్, తదితరులు పాల్గొన్నారు.




## సాకేతపురం వర్తకసంఘం ఆధ్వర్యంలో దసరా నవరాత్రి వేడుకలు

*సారపాక, ప్రభాతవార్త :*



సారపాకలో గల సాకేతపురి వర్తకసంఘం ఆధ్వర్యంలో శ్రీదేవీశ ˘రన్నవరాత్రులు మహోత్సవాలు అంగరంగవైభవంగా ప్రారంభ మయ్యాయి. ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో అమ్మవారిని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా గణేష్ పూజా పుణ్యాహావచనం, రక్షాబంధనం, పంచగవ్యప్రాశన, అంకురార్పణ, గోపూజ, కలశస్థాపన, మండపారాధన, తీర్ధ ప్రసాద వినియోగం నిర్వహించారు. సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు శ్రీదేవి భాగవతము, శ్రీభక్త చెరువు రాఘవేంద్రప్రసాద్ ప్రవచనం అనంతరం లలిత సాహస్ర నామా స్తోత్రం, సాకేతపురి మాతృమండలిచే నిర్వహించారు. సాకేతపురి వర్ధకసంఘం ఆధ్వర్యంలో 19వ శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్య దర్శులు ఎం.వీ.సుబ్రహ్మణ్యం, వై.కామేశ్వరరావు, వై.వీ.రమణ, కోశాధికారి కే.గోపికిషోర్, కమల్‌సాహు, గౌరవ అధ్యక్షుడు తవిటి లక్ష్మీ నారాయణ, సలహాదారులు కే.అంకిరెడ్డి, జలగం చంద్రశేఖర్, సభ్యులు సిలువేరు వీరాంజనేయులు, శ్రీరామ్, వెంకన్న, అయ్యప్ప, వీరభద్రం, శేఖర్‌రెడ్డి, రాధ, పాల్గొన్నారు.

## సుకుమా జిల్లాలో ఎదురుకాల్పులు

*చర్ల, ప్రభాతవార్త :*

ఛత్తీస్‌ఘడ్‌లోని సుక్మా జిల్లాలో బొత్తలంక ఎర్రపల్లిలో మావోయిస్టులకు భద్రతా బలగాలు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. మావోయిస్టులే లక్ష్యం చేసుకుని అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టులు తారస పడడంతో ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో పలువురు మావోయిస్టులు గాయపడినట్లు సమాచారం. ఈ కూంబింగ్ ఆపరేషన్‌లో జిల్లా ఫోర్స్ డీఆర్‌జీ (డిస్ట్రిక్ట్ రిజర్వ్‌గార్డ్), బస్తర్ ఫైటర్, కోబ్రా దళాలకు చెందిన అనేక బెటాలియన్‌లు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. 206,208,204, 203 కోబ్రా కార్ప్స్‌లోని దళాలు ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో భాగంగా ఉన్నాయి. నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా బుధవారం చింతవాగు నది ఒడ్డున ఎదురుకాల్పులు జరిగాయి.

## పోషణ పక్షోత్సవాలు విజయవంతం

**-గర్భిణీలు, బాలింతలు పోషకాహారాన్ని తీసుకోవాలి**

**-ఐసీడీఎస్ సీడీపీవో నవ్యశ్రీ**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న పోషణ మాసోత్సవాలు విజయవంతంగా జరిగాయని, పోషణమాసోత్సవాలు ముగింపు సందర్భంగా దుమ్ముగూడెం ఐసీడీఎస్ సీడీపీవో నవ్యశ్రీ తెలిపారు. మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న రైతు వేదిక వద్ద పోషణ మాసోత్సవాలు ముగింపు వేడుకలు గురువారం జరిగాయి. ఈ సందర్భంగా సీడీపీవో నవ్యశ్రీ మాట్లాడుతూ .. గర్భిణీలు బాలింతలు, పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని, ఆరోగ్య పరీక్షలు, పరిసరాల పరిశుభ్రత, తదితర అంశాలపై వారికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఏఎం, ఎంఏఎం అండర్‌వైట్ (లోపపోషణ) పిల్లల పెరుగుదల పర్యవేక్షణ ఎస్ఎస్ఎఫ్‌టీ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. మునగాకు, కరివేపాక, ఉసిరి, చింత, వెలగ, పనస, మొక్కలను పెంచి వాటిని వాటిని సంరక్షించుకోవాలని మహిళలకు తెలిపారు. మునగాకు నిరంతరం ఆహారంలో భాగంగా చేసుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా పలువురు సూపర్‌వైజర్‌లు మాట్లాడుతూ .. ఫ్రీ స్కూల్ సిలబస్, ఎస్ఎస్ఎఫ్‌పీ గురించి వివరించారు. గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు ధనలక్ష్మి, సౌమ్య, సుశీల, రాజేశ్వరి, పోషణ్‌అభియాన్, ప్రతినిధి మౌనిక, వైద్యఆరోగ్యశాఖ సూపర్‌వైజర్‌లు వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం ధనలక్ష్మి, మలేరియా సిబ్బంది బాబురావు, పలువురు బద్రాచలం, దుమ్ముగూడెం మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్‌లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు. పోషణ మాసోత్సవాల ముగింపు సందర్భంగా రైతు వేదికలో ఫుడ్‌స్టాల్స్ లోగోస ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బతుకమ్మ సంబురాలను నిర్వహించారు.



# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన

## ఎయిడ్స్ నియంత్రణ ప్రాజెక్ట్ డైరెక్టర్ హైమవతి

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.హైమావతి గురువారం మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాదుల తీవ్రత, మందుల సరఫరా, వైద్యుల లభ్యత, ల్యాబ్ పరీక్షలు, వైద్య సేవలను పరిశీలించారు. అదేవిధంగా జనవరి నుండి సెప్టెంబర్ వరకు నమోదైన డెంగ్యూ, మలేరియా వివరాలతో పాటు ఖాళీగా ఉన్న డాక్టర్ల, వైద్య సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని అంతేగాకుండా హెచ్ఐవి స్క్రీనింగ్ కోసం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో పనిచేసే యంఎల్‌హెచ్‌పిలు చేయాలని పాజిటివ్ నిర్ధారణ అయితే జిల్లాకేంద్రంలోని ఐసిటిసి సెంటర్‌కు పంపించి కౌన్సిలింగ్ ఇప్పించాలని తెలిపారు. వారి వెంట



అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ రాజ్‌కుమార్, ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెడెంట్ డాక్టర్ వెంకట్, డిఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్, ప్రోగ్రాం ఆఫీసర్ సుధీర్‌రెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ జగదీశ్వర్, ఫిజీసియన్ డాక్టర్ సుధాకర్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ 2023కి ఎంపిక కాబడిన అభ్యర్థులకు శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్

**5 అక్టోబర్ 2024లోపు దృవీకరణ పత్రాలు సమర్పించాలి**



**ములుగు జిల్లా, ప్రభాతవార్త :**
ఉపాధ్యాయ పోస్టులకు అర్హత పొందిన అభ్యర్థులు 5 అక్టోబర్ 2024లోపుగా వారి దృవీకరణ పత్రాలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లాలో 192 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి డీఎస్సీ పరీక్షల ద్వారా 576 మంది అర్హత పొందారని వీరిలో 1 : 3 ప్రకారం పోస్టులను భర్తీ చేయడం జరుగుతుంది. 1:3 నిష్పత్తిలో ఎంపిక కాబడినటువంటి అభ్యర్థులకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు ఐదవ తేది వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించబడుతుందన్నారు. అర్హత పొందిన వారికి త్వరలోనే అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని సంప్రదించాలని ఆ ప్రకటనలో కలెక్టర్ కోరారు.

# వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించాలి



## డిప్యూటి డీఎంహెచ్‌వో డా.ప్రకాష్

**చెన్నారావుపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త**
వ్యాదులను ప్రాథహిక దశలోనే గుర్తించి ప్రాణాలను కాపాడుకోవాలని నర్సంపేట డిప్యూటి డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాష్ అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో డెంగ్య వ్యాది లక్షణాలతో సంగెం కళ్యాణి అనే విద్యార్థి మృతిచెందిన విషయం తెలిసిందే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యాధికారి డాక్టర్ సరోజ ఆధ్వర్యంలో రోగులను పరీక్షించి మందులు పంపిణి చేశారు. కాగా డిప్యూటి డీఎంహెచ్‌వోతో పాటు ఎంపిడివో శ్రీవాణి వైద్య శిబిరాన్ని సందర్శించారు. గ్రామంలోని వ్యాదిగ్రస్తుల జాబితా నివారణ చర్యలకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్వరమే కదా అని నిర్లక్ష్యం చేయకూడదన్నారు. కొద్దిపాటి అనారోగ్యానికి గురైన వెంటనే ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. తద్వారా వ్యాధులను గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. కాగా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ గ్రామాల్లో నిరంతరం ఫీవర్ సర్వే చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాదులు ఇంకా ప్రభుత్వ సిబ్బంది ఆశా కార్యకర్తలు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. వైద్య శిబిరంలో సీహెచ్‌వో భద్రయ్య, సూపర్వైజర్లు రామేల్, కిరియ సిబ్బంది వెంకటరెడ్డి, సురేందర్, రమ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ ఫ్యామిలీ సర్వేను పరిశీలించిన కలెక్టర్



**మహబూబాబాద్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**
మున్సిపాలిటి పరిధిలోని రజాల్‌పేట్, సలార్‌తండలలో జరుగుతున్న డిజిటల్ ఫ్యామిలీ సర్వేను గురువారం జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. జిల్లాలోని దంతాలపల్లి రామవరం, మరిపెడ పట్టణం 14వ వార్డు, డిజిటల్ సర్వే జరుగుతుందని తెలిపారు. ఒకరికి ఒక డిజిటల్ ఐడి, మొత్తం ఫ్యామిలీకి డిజిటల్ ఐడి ద్వారా పూర్తిగా డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సూచించన మేరకు పక్కాగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని సంబందిత రెవెన్యూ డివిజన్ అధికారులను ప్రత్యేక బృందాలను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట తహశీల్దారు భగవాన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

# సర్వేను పక్కాగా నిర్వహించాలి..

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రభుత్వం జారీ చేయనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డుకోసం జరుగుతున్న సర్వే పూర్తిస్థాయిలో పక్కాగా జరగాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంపికచేసిన కుటుంబాలలో గురువారం నుంచి 7వ తేదీ వరకు జరిగే డిజిటల్ కార్డు జారీ ప్రక్రియకు సంబంధించిన సర్వేను జనగామ మున్సిపాలిటీ పరిధిలోని 24వార్డులో, స్టేషన్‌ఘన్‌పూర్ మండలం కన్నాయిపల్లిలో



కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న అధికారులతో మాట్లాడుతూ కుటుంబంలో ఉన్న వ్యక్తుల పేరు, జండర్, పుట్టిన తేదీ, వయసు, కుటుంబ పెద్దతో ఉన్న సంబంధం, ఆధార్ నంబర్, అడ్రస్ తదితర వివరాలన్నీ పక్కాగా ఏ ఒక్కటి మిస్ కాకుండా నమోదు చేయాలన్నారు. ప్రతీ రోజు కనీసం 50కుటుంబాలలో సర్వే అయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేర నిర్ణీత గడువులోగా సర్వే పూర్తి కావాలన్నారు. అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ జనగామ మండలం పెద్దతండా (వై) లో జరుగుతున్న సర్వేను అలాగే పాలకుర్తి మండలం రాఘవాపురంలో సర్వే తీరును అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ పరశీలించారు. ఈసందర్భంగా సర్వే చేస్తున్న బృందాల వారికి తగుసూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సంబంధిత తహసీల్దార్ పాల్గొన్నారు.

# కంప్యూటర్‌సైన్స్ విభాగంలో శ్రీలేఖకు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 3 ప్రభాతవార్త :**



అన్నామలై యూనివర్శిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధకురాలు తోటకూరి శ్రీలేఖకు డాక్టరేట్‌ను అన్నామలై యూనివర్శిటీ అధికారులు ప్రకటించారు. డా.శ్రీలేఖ రియాక్టీవ్ బ్లాక్ చైన్ మోడల్ అండ్ క్రిప్టోగ్రాఫిక్ టెక్నిక్స్ టు సెక్యూర్ ద క్లౌడ్ స్టోరేజ్ సిస్టం అనే అంశంపై కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకులు డా.ఎస్.విజయభాను, కోగైడ్ ఆచార్యపి.నిరంజన్‌రెడ్డి పర్యవేక్షణలో తన సిద్ధాంత గ్రంథాన్ని పూర్తిచేశారు. పీహెచ్‌డీ చేయడానికి తన భర్త డా.సోల్తీ కిరణ్‌కుమార్ ప్రోత్సాహంతోపాటు కుటుంబ సభ్యుల సహకారం వల్ల డాక్టరేట్‌ను సాధించానని డా.శ్రీలేఖ తెలిపారు. శ్రీలేఖ ప్రస్తుతం వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల బొల్లికుంటలో అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారు. డా.శ్రీలేఖను వాగ్దేవి కళాశాల యాజమాన్యం విద్యార్థులు స్కాలర్లు గ్రామస్తులు, అధ్యాపకులు అభినందించారు.

# సిలబస్ పూర్తిపై దృష్టి సారించాలి: డీఐఈవో

## ఘనంగా భద్రకాళి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు



**నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త**
ప్రైవేటు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు విద్యార్థుల హాజరు, సిలబస్‌పై దృష్టి సారిస్తూ భోధనా రీతులను మెరుగు పర్చుకోవాలని వరంగల్ జిల్లా ఇంటర్మీడిట్ విద్యాధికారి శ్రీధర్‌సుమన్ అన్నారు. గురువారం నాడు నర్సంపేట మండలంలోని పలు కళాశాలలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. మండలంలోని భద్రకాళి ఒకేషనల్ జూనియర్ కళాశాలలను సందర్శించి రికార్డులు, తరగతుల నిర్వహణ విద్యార్థులకందాల్సిన సౌకర్యాలపై పలు సూచనలిచ్చారు. కళాశాలలో ప్రెషర్స్ డే కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మంచి లక్ష్యాలతో విద్యార్థులు అధ్యాపకుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహనీయుల జీవిత చరిత్రల అధ్యాయనం ద్వారా ఎప్పటికపప్పుడు విద్యార్థులు ఆత్మ సంస్కారాన్ని అలవర్చుకోవాలని అన్నారు. కళాశాలల్లో విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉందని, హాజరు పెంపు కోసం అధ్యాపకులు కృషి చేయాలని అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అధ్యాపకులు బోధనా రీతులను మెరుగు పర్చుకోవాలని, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీషు ప్రాక్టికల్స్‌కు గాను సిద్దపరచాలలు, గ్రంథాలయం తదితర మౌళిక సదుపాయాలు పెంచడానికి కృషి చేయాలని సూచించారు. జూ కళాశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న సేవలను కళాశాల టైంటేబుల్ విద్యార్థుల ఫలితాలు, అటెండెన్స్, రికార్డులను పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ దిలీప్, ప్రముఖ వ్యాపార వేత్త బొద్దిరెడ్డి నర్సింహారెడ్డి, కళాశాల చైర్మన్ గాదె సింధు, రమేష్, మదర్స్ ల్యాండ్ హైస్కూల్ చైర్మన్ పాశికంటి రమేష్, సీనియర్ జర్నలిస్ట్ జినుకల రజిని కుమార్, కాసుల రవి, కుమార్, ప్రిన్సిపాల్ మనోహర్, సిబ్బంది రాజశేఖర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

# క్యాంపు కార్యాలయంలో చండిక హోమం

## హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

**పాలకుర్తి, ప్రభాతవార్త :**



పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో గురువారం చేపట్టిన చండికా హోమం సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రాజారామ్మోహన్‌రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు వేదమూర్తులచే హోమం, చండీయాగం, ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి బైరుభార్గవ్, జిల్లాకాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు జలగం కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పట్టణ మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, పట్టణపార్టీ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి పన్నీరు వెంకన్న, పెనుగొండ రమేష్, ఆరం శ్రీను, సలీం, యాకూబ్, ఆకుల నాగరాజు, సునీల్, శ్రీనివాస్, సోమన్న, గంగు నవీన్‌శర్మ, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మతల్లి విగ్రహానికి భూమిపూజ

ఇనుగుర్తి,అక్టోబర్ 3, ప్రభాతవార్త



మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో మామిడి వంశ కుటుంబ సభ్యుల సహకారంతో కెక్కెర్లవాణి కుంట సమీపంలో మామిడి సోమయ్య చేతుల మీదుగా గురువారం గ్రామప్రజల సమక్షంలో బతుకమ్మతల్లి విగ్రహానికి భూమిపూజను నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడి కుటుంబ సభ్యులు బతుకమ్మ విగ్రహాన్ని నెలకొల్పడంపై గ్రామప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిడి శోభన్, మాజీ ఎంపిటీసిలు మంజుల మంగ్యానాయక్, మామిడి జనార్దన్, వీరభద్రయ్య, మాలోతు మంగ్యా, బానోతు సూర్య, మలిశెట్టి శ్యామ్, మద్దికుంట్ల వెంకన్న, మామిడి సారయ్య, బొల్లు సంపత్, స్టాలిన్ గ్రామప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని ఎంపి పరామర్శ

ఇనుగుర్తి,అక్టోబర్ 3, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన మృతుల కుటుం బాలను మహబూబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ స్థానిక కాంగ్రేస్ నాయకులతో కలిసి గురువారం పరమార్శించారు. మండల కేంద్రానికి చెందిన గుజ్జునూరి బాబురావు సతీమణి రామతార మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎంపి వారి నివాసానికి వెళ్ళి మృతురాలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి వెంట నెల్లికుదురు జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు, బైరు అశోక్, చిన్నాల కట్టయ్య, యాకుబ్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసోసియేట్ అధ్యక్షులుగా వెంకట్‌రెడ్డి

నర్సింహులపేట,అక్టోబర్ 3, ప్రభాతవార్త



పిఆర్‌టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన అనుమాండ్ల వెంకట్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అసంఘం మండల అధ్యక్షులు, కార్యదర్శి టి పూర్ణచందర్, కె సంజీవ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.... ఈ ఎన్నిక కార్యక్రమం జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగిందని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్‌టియు ముందుంటుందన్నారు. కాగ జిల్లా ఉపాధ్యక్షులుగా కొండ నర్సింహారెడ్డి, శేఖర్, వీరెందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

## భారీ వర్షానికి కూలిన ఇల్లు

చిన్నగూడూరు,అక్టోబర్3,ప్రభాతవార్త



మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో గతరాత్రి కురిసిన భారి వర్షానికి గ్రామానికి చెందిన కొంపల్లి రాంమూర్తి ఇల్లు పూర్తిగా నెలమట్టం అయింది. విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించి తమవంతు సమాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇందిరమ్మ కమిటీ ఉపాధ్యక్షుడు యాకన్న, సభ్యులు బాలు, గ్రామపార్టీ అధ్యక్షుడు భద్రయ్య, మురళి, రమేష్, వీరాచారి తదితరలు ఉన్నారు.

## చీటింగ్ కేసులో మహిళ అరెస్టు

మధిర అక్టోబర్ 03, ప్రభాతవార్త :

తన భర్త అక్కకు చెందిన బ్యాంకు ఖాతా నుండి ఆమెకు తెలియకుండా నగదును డ్రా చేసి వాడుకున్న కేసుకు సంబంధించి అరెస్టు చేసినట్లు పట్టణ ఎస్సై ఎన్.సంధ్య తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఆమె తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మధిర పట్టణం ముస్లిం కాలనీకి చెందిన ఖాజాబీ అనే మహిళ తన పొలం అమ్మిన రూ. 5లక్షలు, తన భర్త రిటైర్మెంట్ ద్వారా వచ్చిన మరో 20 లక్షలను బ్యాంకులో డిపాజిట్ చేసుకుంది. ఈమె అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న ఖాజాబీ సోదరుడు దస్తగిరి ఆయన భార్య ఖాసింబీలు బ్యాంకు ఖాతాను తమ ఫోన్ నెంబర్‌కు లింక్ చేయించుకొని ఫోన్‌ఫే ద్వారా ఖాజాబీ అకౌంట్లో ఉన్న డబ్బులను డ్రా చేసింది. ఈ విషయాన్ని ఆలస్యంగా తెలుసుకున్న ఖాజాబీ తాను మోసపోయానని ఈ విషయంపై తనకు న్యాయం చేయాలని మధిర పట్టణ పోలీసులకు రెండు నెలల క్రితం ఫిర్యాదు చేసింది. ఆమె చేసిన ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహించిన క్రమంలో ఏడాది ఆగస్టు మూడున దస్తగిరిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరచగా గురువారం నాడు ఖాసింబీని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై సంధ్య తెలిపారు.

## చికిత్స పొందుతూ వివాహిత మృతి




ములకలపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

చికిత్స పొందుతూ వివాహిత మృతిచెందిన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీస్‌లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని మూకమామిడికి చెందిన భూక్యా రేణుకను 2022లో టేకులపల్లి మండలం దంతల తండాకు చెందిన భూక్యా బాబూలాల్‌కు వివాహం చేశారు. అయితే వివాహం అయిన నాటి నుండి భర్త మరియు అత్త, మామలు, నా అల్లుడి అన్న కలిసి నా కుమార్తెను మానసికంగా, శారీరకంగా హింసించే వారని తరచూ కొట్టే వారని, ఇంకా పిల్లలు పుట్టక పోవడంతో గొడ్రాలు అంటూ మానసికంగా కృంగదీశారని తెలిపారు. ఈ నేపధ్యంలో పుట్టింటికి వచ్చిన రేణుక గత నెల 27న కలుపు మందు త్రాగగా ఖమ్మం ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ నా కూతురు 2వ తేదీ రాత్రి మరణించిందని తెలిపారు. నా కుతూరు మరణానికి ఆమె భర్త, వారి కుటుంబ సభ్యులని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని నా న్యాయం చేయాలని స్థానిక పోలీస్‌లకు ఆమె ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్‌హెచ్‌ఓ పుల్లారావు కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నారు.

## మధిర 17వ వార్డులో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే



మధిర అక్టోబర్ 03, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డులు జారీ చేసేందుకు కుటుంబ సర్వే నిర్వహణకు పైలట్ ప్రాజెక్టులో భాగంగా చింతకాని మండలం, సీతంపేట గ్రామము మధిర మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డును ఎంపిక చేశారు. ఈ వార్డులో మొత్తం 170 కుటుంబాలు ఉన్నాయి. ఈ రోజు ఆ వార్డులో తహశీల్దార్ రాంబాబు ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ షఫీ ఉల్లా ఇతర అధికారుల టీం సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఖమ్మం ఆర్డిఓ గణేష్, క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ నిబంధనలు డిజిటల్ కార్డుకు సంబంధించి తీసుకోవాల్సిన వివరాల విషయమై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక ఇంటికి సంబంధించిన వివరాలతో కూడిన నివేదికతో ఫ్యామిలీ డిజిటల్ కార్డును ప్రభుత్వం తయారుచేసి అందించనుందన్నారు. దీనిలో భాగంగానే రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ, హెల్త్ ఇతర సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నదన్నారు. తప్పనిసరిగా ప్రతి కుటుంబ సభ్యులు వారి వారి వివరాలను సంబంధిత సర్వే అధికారులకు సర్వే సందర్భంగా అందజేయాలని అధికారులు పేర్కొన్నారు. ఈ తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ఈ నెల 7 వరకు కొనసాగనున్నదని ప్రతి ఒక్క కుటుంబం తప్పనిసరిగా అందుబాటులో ఉండి వివరాలు అందజేయాలని అధికారులు కోరారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## డిజిటల్ కార్డు సర్వేను పరిశీలించిన అధికారులు



ములకలపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ములకలపల్లి మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసి మండలంలో డిజిటల్ కార్డు సర్వేను చేపట్టింది. ఈ సర్వే మండలంలో రెండు అధికార బృంద సభ్యులు పర్యటించి సర్వే ప్రక్రియను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరుకు నేటి నుండి ఈనెల 8వ తేదీ వరకూ మండలంలో సర్వే జరగనుంది. కాగా గురువారం మండలంలోని ముత్యాలంపాడు గ్రామ పంచాయతీలో ప్రారంభమైన ఫ్యామిలి డిజిటల్ కార్డు సర్వేను జిల్లా జాయింట్ కలెక్టర్ డి వేణుగోపాల్, డిప్యూటి నోడల్ ఆఫీసర్ టి సుమలు సందర్శించి బృంద సభ్యులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. రెండు బృందాలకు గాను ఒక బృందానికి తహశీల్దార్ జి పుల్లారావు నేతృత్వం వహిస్తుండగా 2వ బృందానికి ఎంపిడిఓ మహాలక్ష్మి నేతృత్వం వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భద్రు, కార్యదర్శులు ఇబ్రహీం, సునేశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల వేతనాలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలి



ములకలపల్లి, అక్టోబర్ 03 ప్రభాతవార్త:

కార్మికుల వేతనాలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. గురువారం మండల సిఐటియు కార్యాలయంలో బుగ్గ వెంకట నరసమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని, గ్రీన్ అంబాసిడర్‌లను విధుల్లో నుండి తొలగించే ప్రయత్నాలు మానుకోవాలని అన్నారు. 5 నెలలుగా కార్మికులకు వేతనాలు లేవని దీంతో పంచాయతీ కార్మిక కుటుంబాలు పూట గడవక ఇక్కట్లు పడుతుంటే అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. పంచాయతీ కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుబ్బా ధనలక్ష్మి, నిమ్మల మధు, రుక్మాధరావు, మస్తాన్, సాయిరత్న, శ్రీనివాస్, తిరుపతమ్మ, క్రాంతి, శ్రీను, సుజాత, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణాలపై కాలయాపన చేస్తే ఊరుకోం : బిఆర్ఎస్

*ఇనుగుర్తి,అక్టోబర్ 3, ప్రభాతవార్త*

ఇనుగుర్తి మండలంలో కలిసే ప్రసక్తే లేదని,నాడు అన్నవారే నేడు విలేకరుల సమావేశం పెట్టడం విడ్డూరంగా ఉందని,మండలం ఏర్పాటు కాకపోతే నేడు మీరు అనుభవిస్తున్న పార్టీ పదవులు ఎక్కడివని బిఆర్ఎస్ మండల పార్టీ వర్కింగ్ అధ్యక్షులు బొబ్బిలి మహేందర్‌రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...మండలానికి నూతన వ్యవసాయ అధికారి,విద్యాశాఖ అధికారిని నియమించటానికి అడ్డురాని కోర్టు కేసులు,కేవలం తహశీల్దార్, ఎంపిడిఓ, పోలీస్‌స్టేషన్ కార్యాలయాలు నిర్మాణం చేపట్టడానికే అడ్డువస్తున్నాయా అని ప్రశ్నించారు ? పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న మాట్లాడుతూ...మండలంలో విలీన గ్రామాలు



నాటి ఎమెల్యే శంకర్‌నాయక్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చొరువతో చేరారని, ఈక్రమంలో ప్రతి తండాకు బిటిరోడ్డును వేయించిన ఘనత మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయకే దక్కుతుందన్నారు.మండల కేంద్రంలోని పాఠశాలలో తక్షణమే యుద్ధప్రతిపాదికన రూ.10లక్షలలో రెండు గదులు ఏర్పాటు చేస్తామని పత్రికాముకంగా చెప్పినప్పటికి నెలలు గడుస్తున్నా ఇంతవరకు టెండర్లు పిలువకపోవడం బాదకరం అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు కల్వర్టులు తెగితే వచ్చి చూశారే తప్పా నిర్మాణాలేవని ఎద్దేవా చేశారు.దసరా తరువాత నిర్మాణాలపై ఆందోళన చేపడు తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,రామన్న నాయక్,మామిడి శోభన్,పింగిలి శ్రీనివాస్,దేవేందర్,గండు నాగయ్య,వీరు నాయక్,రవి,నరేందర్,వివిద గ్రామాల పార్టీ అద్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ఝాన్సీరెడ్డికి గాయాలు

**కాసం ప్రారంభోత్సవంలో అపశృతి**

*తొర్రూరు,అక్టోబర్3,ప్రభాతవార్త*




తొర్రూరు పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాసం షాపింగ్‌మాల్ ప్రారంభోత్సవానికి గురువారం పాలకుర్తి కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేయగా,షాపింగ్‌మాల్ ముందు ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ సభా వేదికపైన నిల్చుండి ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రజలకు ఝాన్సీరెడ్డి అభివాదం చేస్తున్న క్రమంలో వేదికపైకి ఎక్కువ మంది ప్రజలు ఒక్కసారిగా ఎక్కడంతో వేదిక బరువును తట్టుకోలేక కూలడంతో ఝాన్సీరెడ్డి కిందపడటంతో ఆమే కాలికి తీవ్రగాయమైంది.హుటాహుటినా పార్టీ శ్రేణులు తొర్రూరులోని ఓ ప్రవేట్ అస్పత్రికి తరలించి,ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం హైద్రాబాద్‌లోని అపోలో అస్పత్రికి తరలించారు.

## ఇంటింటా డిజిటల్ కార్డుల సర్వే

*దంతాలపల్లి,అక్టోబర్ 3,ప్రభాతవార్త*

మండలంలోని దామరవంచ గ్రామంలో రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు కుటుంబ డిజిటల్ కార్డుల జారీకోసం గ్రామంలో అధికారులు సర్వే నిర్వహించారు.ఇంటింటి సర్వే కార్యక్రమంలో బాగంగా అధికారులు కుటుంబ సభ్యుల వివరాలు స్వీకరిస్తూ,కుటుంబ యజమానిగా మహిళా పేరును నమోదు చేసుకున్నారు.కాగ ఈ కార్యక్రమాన్ని అర్డిఓ నర్సింహారావు పరిశీలించారు.అనంతరం అర్డీఓ నర్సింహారావు మాట్లాడుతూ....ఇది ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాతమ్మక కార్యక్రమం ఐనందున ప్రజలు సమాచారం ఇచ్చి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్ర రాజేశ్వర్‌రావు,అర్ఐ నజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టి సత్తాచాటాలి

*గార్ల, అక్టోబర్3 ప్రభాతవార్త:*



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కాంగ్రెస్‌పార్టి అభ్యర్థుల గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేసి పార్టి సత్తాచాటాలని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్ అన్నారు. ఆల్ఇండియా రాజీవ్‌గాంధి గ్వరబాయ్ మత్రో వ్యవస్థాపక అద్యక్షులు జర్పుల లచ్చిరాం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలను అర్హులైన ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, పథకాలు అర్హులందరు సద్వినియోగం చేసుకొనేలా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలన్నారు. గార్ల రైల్వేస్టేషన్‌లో ఇంటర్‌సిటి, శాతవాహన ఎక్స్‌ప్రెస్‌ల నిలుపుదల, జిల్లా కేంద్రం నుండి గార్లకు బస్సు సౌకర్యం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఫోన్‌లో సంభాషించి ఏర్పాటుకు కృషి చేశారు. అనంతరం జర్పుల లచ్చిరాం దంపతులు ఎంపి బలరాం నాయక్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. కాంగ్రెస్‌పార్టి గార్లమండల సీనియర్ నాయకులు రావూరి వెంకట్రామయ్య, సూరపురెడ్డి వెంకటరెడ్డి, ఆళ్ళ సాంబశివరావు, గుండా వెంకటరెడ్డి, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, శంషాద్‌బేగం, మాజీఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్, కొనతం సత్యనారాయణరెడ్డి, జర్పుల పృధ్విరాజ్‌నాయక్, బాదావత్ రవి, బాణోత్ హథిరాంనాయక్, మాళోత్‌బిచ్చా, మహ్మద్ హకీం, యూత్ నాయకులు ఎర్రగడ్డ శ్రీనివాస్, గోసు నగేష్, రాహుల్‌నాయక్, సర్వేస్, భాస్కర్‌నాయక్, భీముడు నాయక్, నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## వెంకటరత్నం ఆశయాలు స్ఫూర్తిదాయకం

*గార్ల, అక్టోబర్3 ప్రభాతవార్త:*

పార్టి బలోపేతంతో పాటు నిరుపేదల సమస్యల పరిష్కారం కోసం నిత్యం కృషిచేసిన సిపిఐ పార్టి నాయకులు కట్టెబోయిన వెంకటరత్నం ఆశయాలు స్ఫూర్తిదాయకమని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి అన్నారు. గురువారం మద్దివంచ గ్రామంలో పార్టి శాఖకార్యదర్శి దూపాటి జనార్ధన్ అద్యక్షతన జరిగిన వెంకటరత్నం సంస్మరణసభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు వెంకటరత్నం మరణం సిపిఐపార్టికి తీరని లోటన్నారు. పార్టికి కట్టుబడి నిబంధనల మేరకు పార్టి బలోపేతానికి తనకొనూపిరి వరకు ఎంతో కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. పార్టి రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, ఖమ్మం డిసిసిబి మాజీచైర్మన్ కూరాకుల నాగభూషణం, న్యాయ వాది మేకల సుగునారన్, బిఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు, వేసిరెడ్డి నాగేశ్వరావు, బోడ మోహన్‌కృష్ణ, బండిసత్యం, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, కాంగ్రెస్‌పార్టి మండల అద్యక్షులు ధనియా కుల రామారావు, జిల్లా నాయకులు గండా వెంకటరెడ్డి, సిపిఎం నాయ కులు ఇమ్మడి గోవిందు, సారిక శ్రీనివాస్, నాదెండ్లపద్మ, రాగం రమేష్, సిపిఐఎంఎల్ గౌనిభద్రయ్య, కుటుంబ సభ్యులు, తదితరులున్నారు.

## పిఆర్‌టియు కార్యదర్శి, ఉపాధ్యక్షులుగా రవికుమార్, శ్రీనివాస్ ఎన్నిక

*బోనకల్, అక్టోబర్ 03, ప్రభాతవార్త*

పిఆర్‌టియు సంఘం జిల్లా కార్యదర్శిగా సిహెచ్.రవికుమార్, ఉపాధ్యక్షులుగా కుమ్ము శ్రీనివాసరావులు ఎన్నికయ్యారు. ఖమ్మంలో గురువారం జరిగిన ఆ సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశంలో నూతన జిల్లా కమిటీని





ఎన్నుకున్నారు. మండలంలో పని చేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులకు జిల్లా కమిటీలో స్థానం కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు అంకిత భావంతో పని చేస్తామని తెలిపారు. తమకు జిల్లా కమిటీలు సముచిత స్థానాన్ని కల్పించినందుకు గాను జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావులకు, మండల అధ్యక్షుడు కొనకంచి రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి మద్దినేని వెంకటేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

*చందుర్తి, ప్రభాతవార్త.*

కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని, అంతరించిపోతున్న ప్రాచీన కలలను కాపాడాలని తెలంగాణ కళాకారుల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చీమ శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో కళాకారులకు ప్రశంసా పత్రాలతో సన్మానించారు. రాష్ట్ర కన్వీనర్ ఎల్లా పోశెట్టి, మండల అధ్యక్షులు దొంగరి లక్ష్మీరాజం, షిరిడి మల్లేశంతో కలిసి ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. చందుర్తి మండలం నుంచి గత వారం రోజుల క్రితం అనేక మంది కళాకారులు హైదరాబాద్ హరిహర కళాభవన్ నందు కోలాటాలు ప్రదర్శించడం జరిగిందని అన్నారు. కళాకారుల కలలను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు, జిల్లా కన్వీనర్ వరాల దేవయ్య, చందుర్తి మండల కళాకారులు దేవుడు మల్లేశం, భూమేష్, పులి నారాయణ, పులి సత్యం, దేవయ్య, బట్టు పర్శ రాములు, బొల్లు మల్లయ్య, తోట లచ్చయ్య, చిర్రం రాజు, మెంగని రవి, బాసోజి వేణు తదితరులున్నారు.

## ప్రభుత్వ భూములు చదును చేస్తున్న వ్యక్తుల బైండోవర్

*చందుర్తి, ప్రభాతవార్త.*

చందుర్తి మండలం సనుగుల అనుబంధ గ్రామం జలపతి తండకు చెందిన గిరిజనులు ప్రభుత్వ భూములను చదును చేస్తుండగా, ఎనిమిది మందిపై అటవీ శాఖ అధికారులు కేసులు నమోదు చేయగా, గురువారం తహశీల్దార్ శ్రీనివాస్ ముందు 8 మందిని బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని చదును చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## కాంగ్రెస్ బలపరిచే అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి

*వేములవాడ, ప్రభాతవార్త.*

కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. 2025 జనవరిలో జరిగే ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 2021 మార్చి 31 వరకు డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రుల ఓట్ల నమోదు భారీ ఎత్తున చేపట్టాలని, కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని, దీనికి కాంగ్రెస్ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు.

# రిఫైనరీ సాధనకు కదలనున్న రైతాంగం

**ప్రైవేటు కి అవకాశమివ్వొద్దంటూ విజ్ఞప్తులు**

**రాజకీయపార్టీలన్నీ ఇదే ఎజెండా తీసుకోవాలని పిలుపు**

**ఎంఎల్ఏ జారె మౌనంపై సందిగ్ధం**







**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

ఎంతవరకూ నిజమో తెలియదు గానీ.,ఉమ్మడి ఖమ్మం జిల్లాల సరిహద్దులో ఒక ప్రధాన ప్రదేశంలో ప్రైవేటు భాగస్వామ్యంలో "పామాయిల్ రిఫైనరి" రాబోతున్నట్లు వస్తున్న వార్తలు సగటు రైతుని ఆలోచనల్లోకి నెట్టేస్తున్నాయి. గడచిన మూడేళ్ళుగా ఈ అంశం చాలా ప్రాధాన్యతను సంతరించుకుని ఉన్న విషయం అందరికీ తెలిసిందే. అశ్వారావుపేట-దమ్మపేట మండలాల్లో అధునాతన పామాయిల్ ప్రాసెసింగ్ యూనిట్లుండటం, అందునా వేలాది ఎకరాల్లో ఇదే ప్రధాన సాగుకావడంతో..ఎలాగైనా సిపిఓ రిఫైనరి ఇక్కడే ఉండాలనేది ఒకరకంగా ఇక్కడి వారందరికీ సెంటిమెంట్ కూడా. సరే.,పోయిన బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఈ ప్రతిష్ఠాత్మక యూనిట్ అనేక కారణాల చేత సిద్దిపేటకు పోయినా పెద్దమనసుతో స్థానిక రైతాంగం గుండెనిబ్బరంతో సంయమనం పాటించింది. అక్కడ పెట్టొద్దని అనం కానీ మాకూ నూనెశుద్ధి కర్మాగారం కావాలని పట్టుపడుతూ వస్తున్నారు. వీరి మనసుల్లో ఈ సెంటిమెంట్ ఇంత ప్రబలంగా పాతుకుపోవడానికి కూడా ఒక ప్రధాన కారణం ఉన్నది. 2016 లో ఆనాడూ మంత్రిగా ఉన్న నేటి అమాత్యులు తుమ్మల నాగేశ్వరరావు దీనిపై ఆశలుచిగురింపజేశారు. పబ్లిక్‌రంగ స ంస్థ నుంచే రిఫైనరీ స్థాపించి వంటనూనెలను వినియోగదారులకు సరఫరా చేద్దామని, దీనికి "ఖమ్మం బ్రాండ్ ఆయిల్స్" అని నామకరణం చేద్దామని ఆనాడు ఆయన ఆకాంక్షించారు. తన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారనే విషయం మనందరికీ తెలిసిందే. ప్రభాతవార్త ఈ వార్తను అప్పట్లో ప్రముఖంగా వెల్లడించింది (ఈవార్తతో ఆ క్లిప్పింగ్ జోడించడం జరిగింది). అదిగో అప్పటినుంచీ "రిఫైనరి-రిఫైనరి" అంటూ ప్రతీ రైతూ డిమాండ్ చేయడం మొదలెట్టారు. తీరా ఈరోజు పరిస్థితి చూస్తే పబ్లిక్‌సెక్టార్‌లో రాకపోతే పోయె..ప్రైవేట్‌కి సావకాశం అందిచొద్దని అంతా కోరుతున్నారు. ఇంత పెద్ద అధునాతన ఆయిల్‌పాం ప్రాసెసింగ్ యూనిట్లున్నాయి, అందునా ఇదంతా తెలంగాణా నూనెగింజల సమాఖ్య అజమాయిషీలో ఉన్నందున పబ్లిక్ సెక్టార్ ని ఆదరించాలని రైతాంగమంతా ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు.

**చరిత్ర పునరావృతమవుతుందా**

2004లో సత్తుపల్లి ఎంఎల్ఎ గా జలగం వెంకటరావు ఎన్నికయ్యాక.,అశ్వారావుపేటలో పామాయిల్ ఫ్యాక్టరీ ఆలోచన పురుడుపోసుకున్నది. పబ్లిక్ సెక్టార్ ప్రయోజనాలను మంటగలిపే అనేక జిఓలను ఆ కాంగ్రెస్ ప్రభుత్వంతో రద్దు చేయించి మరీ ఇక్కడ ఫ్యాక్టరీ నెలకొల్పడానికి బాటలు వేశారాయన. మహా యజ్ఞంలో సీనియర్ నాయకులు జూపల్లి రమేష్ కూడా ప్రధాన భూమిక పోషించగా, ఎపిసోడ్‌లోని ప్రతీ అడుగునీ ఆనాడు ప్రభాతవార్త దగ్గరుండి చూసింది. బుధవారం అశ్వారావుపేటలో జరిగిన అశ్వారావుపేట ఆయిల్‌పాం జోన్ రైతు సంఘ మహా సభలో పాల్గొన్న సీనియర్ రాజకీయ నాయకులు శీమకుర్తి వెంకటేశ్వరరావు కూడా ఇదే అంశాన్ని వేదికపై గుర్తు చేసి, దానివల్లనే జూపల్లికి పుష్పగుఛ్ఛాన్ని ఇస్తున్నానని అన్నారంటే ఇది చరిత్ర కాబట్టి. అప్పటి డివిజినల్ మేనేజర్ కెవి రంగారెడ్డి టీం ఎంత శ్రమించిందో కూడా మాబోటి వాళ్ళకి తెలుసు. కాసేపు దాన్నలా పక్కనపెడితే..ప్రైవేటు పెత్తనాన్ని సహించని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం..తిరిగి 20 ఏళ్ల తరువాత నేడు యాధృచ్ఛింగా ఉన్న అదే కాంగ్రెస్ ఈ రిఫైనరి విషయంలో తప్పటడుగు వేస్తుందా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.

**ఎంఎల్ఏ మౌనంతో పెరుగుతున్న అసంతృప్తి**

గడచిన అసెంబ్లీ ఎన్నికలప్పుడు రిఫైనరి అంశం కూడా ప్రధానంగా తెరమీదకొచ్చింది. తనను గెలిపిస్తే సాధిస్తానని ప్రస్తుత ఎంఎల్ఏ జారె ఆదినారాయణ రైతులకు చెప్పారు. దగ్గర దగ్గర ఈ ప్రభుత్వం వచ్చి ఏడాది కాలం నెత్తినపడుతున్నది. మరి ఇంతవరకూ ఈ విషయంలో కనీస స్పందన లేకపోవడం చర్చనీయాంశమవుతున్నది. ఆయన లెవెల్లో క్షణాలమీద సాధ్యపడకపోవచ్చు. ఇక్కడ అది కాదు సమస్య. అసలు మీరు దీనికోసం ప్రయత్నిస్తున్నట్లుగా మీనుంచి ఎక్కడా సమాచారం ఉండటంలేదు. అవుననో కాదనో దీన్లోని ఆటంకాలిలా ఉన్నాయనో చెప్పాల్సిన బాధ్యత ఆయనపై ఉన్నది. ఆయన మనసులో ఏముందో తత్తిమా పదవీకాలంలోనైనా తెలియకపోదు.

**అన్ని పార్టీలూ ఈ ఎజెండా ప్రకటించాలి**

ఈ అంశాలపై అశ్వారావుపేట ఆయిల్‌పాం జోనల్ రైతుసంఘ అధ్యక్ష కార్యదర్శులు మహేశ్వరరెడ్డి-పుల్లయ్యలు చాలా స్పష్టంగా ఉన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతీ రాజకీయ పార్టీకూడా అశ్వారావుపేటలో క్రూడ్‌పామాయిల్ రిఫైనరి స్థాపన విషయాన్ని ప్రధాన ఎజెండాగా తీసుకునేలా పాటు పడతామని వారిద్దరూ ప్రభాతవార్తకు చెప్పారు. దీనికోసం ఊరూరా పాదయాత్రకు ప్లాన్ చేస్తున్నామని, దీన్ని సాధించుకుంటే మన నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కుతుందని, అందువల్ల ప్రతీ ఒక్కరూ తమవెంట నడిచిరావాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు పటిష్టచర్యలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**ప్రతివారం అధికారులు 3 సంక్షేమ హాస్టళ్లలో బోజనం నాణ్యతను తనిఖీ చేయాలి**

**ప్రతి హాస్టల్‌లో విద్యార్థులతో పుడ్ కమిటీ ఏర్పాటు**

**హాస్టల్‌లో పనిచేసే వంట సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలి**

**హాస్టళ్లలో పారిశుద్ధ్య నిర్వహణపై సంబంధిత అధికారలతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**

జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన బోజనం అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. గురువారం జిల్లాలో ఉన్న గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణపై సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి జిల్లా కలెక్టర్,సంక్షేమ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ స్కూల్స్,ప్రి మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌లో అందిస్తున్న బోజనం, పిల్లలు పడుకునేందుకు డార్మెటరీ, మంచాలు, మరుగుదోడ్లు, స్నానాల గదుల లభ్యత, కుక్ వార్డెన్, హెల్త్ అసిస్టెంట్లకు అవసరమైన శిక్షణ తదితర అంశాలపై అదనపు కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ప్రతి వారం జిల్లాలోని వివిధ వర్గాల అభివృద్ధి అధికారులు 3 సంక్షేమ హాస్టళ్లను తనిఖీ చేసి, బోజనం,నాణ్యతను పరిశీలించాలని తెలిపారు. సంక్షేమ హాస్టళ్లలో బోజన పదార్థాలు, సామాగ్రి సరఫరా టెండర్ జారీ చేసే సమయంలో గత రికార్డులను పరిశీలించి అర్హులకు, నాణ్యమైన పదార్థాలు సరఫరా చేసిన వారికే అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి హాస్టల్‌లో పుడ్ కమిటి ఏర్పాటు చేయాలని, ఆహార పదార్థాల డెలివరీ, స్టోరేజిలలో వీరిని బాగస్వామ్యం చేయాన్నారు. హాస్టల్‌లో విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా చేసేందుకు ప్రణాళికలు రూపొందిచాలని అన్నారు. హాస్టల్‌లో విద్యార్థులు కొంత సమయం ఆహ్లాదంగా గడిపేందుకు అవసరమైన స్పోర్ట్స్ మెటిరియల్ కల్పించాలన్నారు. పిల్లలు వినోదాత్మకంగా గడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. హాస్టల్‌లో డోర్స్, కిటికీలను వెంటనే మెష్ జాలీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ మాట్లాడుతూ ప్రతిశాఖ పరిధిలో ఉన్న రెనిడెన్సియల్ పాఠశాలలు,ప్రీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ వివరాలు ఆరా తీశారు. ప్రభుత్వ వసతి గృహాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రకారం అవసరమైన మేర మంచాలు, పరుపులు ఉండాలని తక్కువ ఉంటే అందించేందుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. దసరా సెలవుల్లో పిల్లలు ఉండి నేపథ్యంలో వసతి గృహాల్లో పనిచేసే వంట సిబ్బంది, వార్డెన్‌లకు విద్యార్థులకు మంచి నాణ్యమైన బోజనం అందించడంపై అవసరమైన శిక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న హాస్టల్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ప్రకారం అవసరమైన అదనపు టాయిలెట్ల నిర్మాణం ఉన్న టాయిలెట్ల మరమ్మత్తు ప్రతిపాదనలు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి జి.జ్యోతి, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి కె.సత్యనారాయణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి, జిల్లా ఇంచార్జ్ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కె.సత్యనారాయణ, ఆర్‌సిఓలు కత్తి వెంకట రామయ్య, కె.నాగేశ్వరరావు, ఇఇలు పి.విన్సెంట్‌రావు, ఎన్ఎస్,రామకోటి, డిఇలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్యం అందాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**

**100శాతం గర్భిణీ మహిళలు ఏఎన్‌సి రిజిస్ట్రేషన్ పూర్తిచేయాలి**

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా పటిష్ట కార్యచరణ**

**అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**

జిల్లాలోని గర్భిణీ మహిళలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, గర్భిణీ మహిళల వైద్య సేవలపై గ్రామంలో పారిశుద్ధ్యంపై అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గర్భిణీ స్త్రీల ఏఎన్‌సి రిజిస్ట్రేషన్ 100శాతం పూర్తి చేయాలన్నారు.సబ్ సెంటర్ల వారీగా ఏఎన్‌సి రిజిస్ట్రేషన్ ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలన్నారు. జిల్లాలో 100శాతం ఏఎన్‌సి రిజిస్ట్రేషన్లకు, మెడికల్ అధికారులు,ఆశా కార్యకర్తలు రెగ్యులర్‌గా ఫాలో అఫ్‌చేయాలని గర్భం దాల్చిన మహిళలను గుర్తించి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసులు జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రికి రిఫర్‌కావాలన్నారు. గర్భిణీ స్త్రీలకు ఆశా కార్యకర్తలతో ట్యాగ్ చేయాలని ప్రసవం సమీపంలో ఉన్న గర్భిణీ మహిళలను ఆశా కార్యకర్తలు నిరంతరం మానిటరింగ్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చూడాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలలో అనీమియా కేసులను గుర్తించి వారికి అంగన్‌వాడి కేంద్రాల ద్వారా అవరమైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలో నిర్వహించిన ఎన్‌సిడి సర్వేలో వచ్చిన ఫలితాల ప్రకారం మందుల పంపిణీ పూర్తి స్థాయిలో జరగాలని ఈ మందులను ప్రజలు వాడే విధంగా చూడాలన్నారు. సీజనల్ వ్యాదుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, డెంగ్యూకేసులు వచ్చిన ప్రాంతాలలో సర్వే నిర్వహించాలని అవసరమైన నేపథ్యంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, స్థానిక సంస్థల అధికారులతో సమయాన్ని తీసుకుంటూ మెరుగైన పారిశుద్ధ్యం పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సుబ్బారావు, జిల్లా పంచాయితీ అధికారిణి ఆశాలత, జిల్లా పశుసంవర్దక అధికారి డా.వేణు, మనోహర్, జెడ్పి డిప్యూటీ సీఇవో నాగలక్ష్మి, డివిజనల్ పంచాయితీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

## బాలత్రిపుర సుందరీ దేవి అలంకరణతో దర్శనం భక్తులతో కిటకిటలాడిన అమ్మవారి మండపాలు



**ఖమ్మంకల్చరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** దుష్టులకు భయంకరి, శిష్టులకు అభయంకరి ఆదిపరాశక్తి అమ్మవారి "శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు" జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా ప్రారంభించారు. ఖమ్మం, మధిర, సత్తుపల్లి, తల్లాడ, వైరా తదితర ప్రాంతాల్లో ఉత్సవాలను జరుపుతున్నారు. నగరంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ, బురహాన్‌పురం, రోటరినగర్, నరసింహస్వామి టెంపుల్ రోడ్డు, రజక వీధి, గాంధీ చౌక్ , నాయుడుపేట, ఎన్టీఆర్ మార్గ్, గట్టయ్య సెంటర్, బస్ డిపో రోడ్డు, సారధినగర్, రిక్కాబజార్ అంబభవానీ ఆలయంలో ,కాలో వ్వడ్డు శివదుర్గా మందిరం, జమ్మిబండ, శుక్రరావుపేట ,శారద దేవాలయం, కవిరాజ్ నగర్, పెద్దతండా తదితర బజార్‌లలో నవరాత్రుల సందర్భంగా భారీ సెట్టింగ్‌లతో చలువ పందిళ్ళు ఏర్పాటు చేసి అమ్మవారిని ప్రతిష్టించారు. మొదటిరోజు బాలత్రిపుర సుందరిదేవి అలంకరణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వారి మండపాలు భక్తులతో కిటకిటలాడాయి. వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో మంగళవాయిద్యాలతో ఆలయ ప్రదక్షిణం, గోపూజ, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, పంచకవ్యారాధన, దీక్షదారణ, ఋత్విక్ వరుణలు, బాలా త్రిపుర సుందరీ మూలమంత్ర అనుష్టానంలు, విశేషార్చనలు, మత్సంగ్రహణం, అమ్మవారి ఉత్సవ మూర్తికి విశేష పంచామృతాభిషేకం, కోవెల సేవ, అగ్నిమధనం, కుండ సంస్కారం, అగ్ని ప్రతిష్టాపన. శ్రీవాసవిదేవి పంచసూక్త హవనంలు, బాలాత్రిపుర సుందరీ మూలమంత్ర హవనంలు, ఆజ్య పూర్ణాహుతి. సాయంత్రం మహిళ భక్తులచే శ్రీలలితా సహస్ర నామ పారాయణం, అంకుర్పారణ, ధ్వజారోహణ పూజలు నిర్వహించారు. 200 మంది భక్తులు వాసవి మాలాధారణ స్వీకరించారు.. వాసవీకన్యకా పరమేశ్వరి దేవాలయ అధ్యక్షులు మేళ్ళచెరువు వెంకటేశ్వర్‌రావు ,ప్రధాన కార్యదర్శి దేవత అనిల్‌కుమార్, కోశాధికారి కొత్తమాసు హేమసుందర్‌రావు, గెల్లా అమర్‌నాథ్, కొప్పు నరేష్, దేవత రాజారావు, చెరుకూరి కృష్ణమూర్తి, గుర్రం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. గాంధీచౌక్ లోని పలు కూడళ్ళలో ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ప్రతిష్టించి భక్తుఉల ప్రత్యేక పూజలు జరిపారు. 37వ కార్పోరేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ అమ్మ వారి మండపాలను సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలంతా సుఖ శాంతులతో వర్ధిల్లేల కరుణించమని ఆయన అమ్మ వారిని వేడుకున్నారు. అరుణచలేశ్వర సహిత శ్రీకనకదుర్గా ,శ్రీవల్లిదేవసేన సమేత శ్రీసుబ్రహ్మణేశ్వరస్వామి వార్ల దేవాలయంలోని అమ్మ వారి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖండ్రిక వెంకటరమణ శర్మ, శివకామేశ్వరశర్మ, దాములూరి రఘుశర్మ, గొళ్ళ నరసింహరావు, సాయి, రెడ్డి, నాగేశ్వరర్‌రావు, భారతి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. శ్రీ శారదా శరన్నవరాత్ర ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. జగత్ ప్రసూతిక అలంకరణతో అమ్మ వారు దర్శించారు. గురువందనం గణపతిపూజ, పుణ్యాహావచనం ,అంకురారోపణం, బిల్వకుల దీక్ష, గోపూజ, అమ్మవారికి సహస్ర నామార్చన, మంత్రపుష్పం పూజలను జరిపారు. ఈ కార్యక్రమంలో ధర్మాధికారి జె. హనుమత్‌ప్రసాద్, ఛైర్మన్ మేనేజింగ్ కమిటీ కె. సీతారామారావు, లక్ష్మినర్సింహరావు, మురళీధర్ , జి. విద్యాసాగర్, కె. భాస్కర్, శమంతకృష్ణ , కె. అచ్చుతరావులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## దశదిన కర్మకు హాజరైన కార్పొరేటర్ జగన్

**రఘునాథపాలెం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామానికి చెందిన అల్లు సుగుణమ్మ దశదిన కర్మకు మండల ఇంచార్జి, 3వ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అల్లుసుగుణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జోనెబోయిన పాపయ్య, జిల్లా నాయకులు మారం కరుణాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పర్మిశెట్టి నరేష్, భాగం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ కార్డు సర్వేను పరిశీలించిన అధికారులు

**ములకలపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ములకలపల్లి మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసి మండలంలో డిజిటల్ కార్డు సర్వేను చేపట్టింది. ఈ సర్వే మండలంలో రెండు అధికార బృంద సబ్యులు పర్యటించి సర్వే ప్రక్రియను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరుకు నేటి నుండి ఈనెల 8వ తేదీ వరకూ మండలంలో సర్వే జరగనుంది. కాగా గురువారం మండలంలోని ముత్యాలంపాడు గ్రామ పంచాయతీలో ప్రారంభమైన ఫ్యామిలి డిజిటల్ కార్డు సర్వేను జిల్లా జాయింట్ కలెక్టర్ డి వేణుగోపాల్, డిప్యూటి నోడల్ ఆఫీసర్ టి సుమలు సందర్శించి బృంద సభ్యులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. రెండు బృందాలకు గాను ఒక బృందానికి తహాశీల్దార్ జి పుల్లారావు నేతృత్వం వహిస్తుండగా 2వ బృందానికి ఎంపిడిఓ మహాలక్ష్మి నేతృత్వం వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భద్రు, కార్యదర్శులు ఇబ్రహీం, సునేశ్, కృష్ణ పాల్గొన్నారు.

# సకాలంలో ప్రభుత్వ సిబ్బంది విధులకు హాజరుకావాలి




## అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌నాయక్ కలెక్టరేట్ విభాగాల పనితీరుపై సమీక్షించిన అదనపుకలెక్టర్

**ఖమ్మం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** కలెక్టరేట్‌లో కలెక్టరేట్ సిబ్బంది సకాలంలో విధులకు హాజరుకావాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్‌నాయక్ అన్నారు. గురువారంఅదనపు కలెక్టర్, జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలెక్టరేట్ విభాగాల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కలెక్టరేట్‌లోని అన్ని విభాగాల్లో పెండింగ్ ఫైల్స్, రన్నింగ్ ఫైల్స్ వివరాలను తెలుసుకొని సకాలంలో వాటి డిస్పోజల్‌కు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. కలెక్టరేట్‌లో విధులు నిర్వహించే కలెక్టరేట్ సిబ్బంది, ఉదయం 10.30 గంటల వరకు లాగిన్ కావాలని, సకాలంలో విధులకు హాజరు కావాలని, అదే విధంగా సాయంత్రం విధులు ముగించే సమయంలో కూడా లాగ్ ఔట్ తప్పనిసరిగా కావాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ విభాగాల సూపరింటెండెంట్‌లె, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాలి దుమారం వానకి నేలపాలైన మహావృక్షం

## దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించిన వద్దెబోయిన

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**



నగరంలో బుధవారం వచ్చిన గాలివానకి 25వ డివిజన్‌లో పురాతనమైన రిక్కాబజార్ ఐకాన్‌గా పేరొందిన 120 సంవత్సరాల పైన చరిత్ర గల మర్రిచెట్టు మహావృక్షం నేలపాలై ఇండ్లు దెబ్బతిన్నందున ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాష్ట్ర ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు, 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ మర్రిబావి దగ్గర గల మర్రిచెట్టును, దెబ్బతిన్న ఇండ్లను చూసి పరిశీలించారన్నారు. ఈ సందర్బంగా వడ్డెబోయిన మాట్లాడుతూ పురాతనమైన ఖమ్మం రిక్కాబజార్ ఐకాన్‌గా గుర్తింపు పొందినటువంటి మర్రిచెట్టు మర్రిబావి దగ్గర మర్రిచెట్టు నేలపాలై ఇండ్లు దెబ్బతిన్నందున 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అక్కడికి చేరుకొని మర్రిచెట్టును ఇళ్లను పరిశీలించి బాధితులను ఓదార్చి అధికారులకు తెలియజేశారు. అటువంటి ఇండ్లను అధికారులు పరిశీలించి బాధితులకు నష్టపరిహారం అందించాలని వడ్డెబోయిన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ, నాగశెట్టి రాధాకృష్ణ, నగర కాంగ్రెస్ నాయకులు బండారు శ్రీను, అనిశెట్టి గిరి, డివిజన్ మైనార్టీ నాయకులు ఎస్‌కె. ఖాజా, కందికొండ శ్రీను, రాకుండే కృష్ణ, నగర ఎస్సీ సెల్ నాయకులు ఎం. నాగభూషణం, పంది నరేష్, బొడ్డు మధు, గట్టుకొండ గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.




# బొగ్గు ఉత్పత్తికి నిర్ధిష్టమైన ప్రణాళికలు తయారుచేయాలి

**- రక్షణతో కూడిన ఉత్పత్తికే ప్రాధాన్యతనివ్వాలి**

**- కొండాపురం మైన్‌లో మ్యాన్‌రైడింగ్ పనులు వేగవంతంగా పూర్తిచేయాలి**

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్(పీపీ) జి.వెంకటేశ్వరరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 3 :*



భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని బొగ్గు ఉత్పత్తికి నిర్ధిష్టమైన ప్రణాళికలు తయారుచేయాలని, మణుగూరు ఏరియాను బొగ్గు ఉత్పత్తిలో అగ్రభాగాన నిలపాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(పీపీ) జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పీకేఓసీ-4, పీకేఓసీ-2, మణుగూరుఓసీ, కొండాపురం భూగర్భగనులను సందర్శించి వ్యూపాయింట్ ద్వారా క్వారీల్లో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, యంత్రాల ద్వారా బొగ్గు లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఏరియా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో రక్షణ ప్రాధాన్యత ఇవ్వాలని, ఏరియా 2024-25 వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన 126.5లక్షల టన్నుల నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిచేసి ఏరియాకు నిర్ధేశించిన ఓబీ లక్ష్యాలను కూడా సాధించాలన్నారు. ఏరియాలో ఆఫ్‌లోడింగ్ పనులు నిర్వహిస్తున్న దుర్గా కంపెనీ ఓబీ వెలికితీత లక్ష్యాలను సాధించాలని, పనులను మరింత వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. పనిగంటలను పూర్తిస్థాయిలో సద్వినియోగ పరుచుకుంటూ యాంత్రికశక్తిని సంపూర్ణంగా వినియోగించు కోవాలన్నారు. బొగ్గు సరఫరాలో ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా ప్రణాళికలు రూపొందించుకొని లక్ష్యసాధనకు పాటుపడాలన్నారు. ఏరియాలో ఓపెన్‌కాస్ట్ గనుల్లో చేరిన నీటిని డిపార్ట్‌మెంట్, ఔట్‌సోర్సింగ్ ద్వారా బయటికి పంపేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు అవసరమైన అన్ని మోటార్లను అందుబాటులో ఉంచుకొని నిరంతరం పర్యవేక్షించాలని ఆయన అన్నారు. కొండాపురం భూగర్భగనిలో మ్యాన్‌రైడింగ్ పనులు వేగవంతం చేయాలని, మ్యాన్‌రైడింగ్ త్వరగా ప్రారంభించేందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, పీకేఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, కొండాపురం మైన్ పీవో వీరభద్రరావు, ఏరియా అధికారులు రాంబాబు, వెంకట్రావు, వీరభద్రుడు, సురేష్, లింగబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు పార్టీ బలోపేతం కోసం శ్రమించాలి

**- అన్నిగ్రామాల్లో శాఖాసమావేశాలు నిర్వహించాలి**

**- ప్రజాసంఘాల నిర్మాణాలు చేపట్టాలి**

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 3 :*




ప్రతిఒక్కరు పార్టీ బలోపేతానికి శ్రమించాలని, పార్టీపుట్టి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అన్ని గ్రామాల్లో శాఖా సమావేశాలు విజయవం తంగా నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి అన్నారు. ఆయన గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ 26నాటికి పార్టీ పుట్టి వందసంవత్సరాలు అవుతుందని, ఈ సందర్భంగా ప్రజాసంఘాల నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం గ్రామస్థాయి నుంచి ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, ఆర్.లక్ష్మీనారాయణ, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, సర్వర్, వీరయ్య, సీతారాములు, జీవీ, కామిశెట్టి రామారావు, ఎడారి రమేష్, తోట రమేష్, రాజబాబు, రాములు, ప్రసాద్, వెంకటేశ్వర్లు, కనితి సత్యనారాయణ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపంచముఖ వేదగాయత్రీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 3 :*



మణుగూరు మండల కేంద్రంలోని గుట్టమల్లారంలో గల శ్రీపంచముఖ వేదగాయత్రీదేవి అమ్మవారి ఆలయంలో గురువారం దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా నవరాత్రి ఉత్సవాలను ఆలయంలో నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ నిర్వాహకులు తెలిపారు.

## దేవీనవరాత్రి ఉత్సవాలు

*అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 3 :*



మండలంలోని మొండికుంట గ్రామం రాజీవ్‌స్ట్రీట్ నందు దేవీనవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారు శ్రీబాలాత్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకోదండరామాలయం వ్యాపారసముదాయంపై నియంత్రణ ఉండాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు సామాజిక కార్యకర్త వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 3 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని శ్రీకోదండ రామాలయం వ్యాపార సముదాయాలపై కంపెనీ నియంత్రణ ఉండాలని కోరుతూ మణుగూరుకు చెందిన సమాజిక కార్యకర్త కర్నె బాబూరావు గురువారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. మణుగూరు ఏరియాలో కోదండరామాలయం, అయ్యప్పస్వామి ఆలయం, వెంకటేశ్వరస్వామి ఆలయాలు ఉన్నాయని, ఆలయాల నిర్వహణకు తోడ్పాటునందించేందుకు సింగరేణి యాజమాన్యం ఆలయాల సమీపంలో వ్యాపారసముదాయాలు నిర్మించి అద్దెకు ఇచ్చారని, కొందారు షాపులకు వెనుక, ముందు షెడ్లు నిర్మించి అధికరేట్లకు అద్దెకు ఇస్తున్నారని, తద్వారా ఆలయాల ఆదాయానికి గండి పడుతుందని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

## విద్యార్థులకు ఆర్థిక సహాయం

*అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 3 :*

అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు లేని విద్యార్థులకు వారి విద్యాఖర్చుల నిమిత్తం రూ.1,30,000 గౌతమీస్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం అందజేశారు. ప్రతివిద్యార్థికి రూ.5వేల చొప్పున 26మంది విద్యార్థులకు అందజేసినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. మూడు సంవత్సరాల నుంచి తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఆర్థికసహాయం అందజేస్తున్నట్లు 2021లో రూ.95వేలు, 2022లో లక్షరూపాయలు, 2023లో రూ.1,30,000 ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌతమీస్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు కె.సోమయ్య, బేతి రమేష్, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి హెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ ఎన్.శేషుబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పాయం పర్యటన

**రోడ్లకు శంకుస్థాపన**

*పినపాక, అక్టోబర్ 03, ప్రభాతవార్త*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. రూ.60లక్షలతో నిర్మించిన బొమ్మరాజుపల్లి, పెంటన్నగూడెం, భూపాలపట్నం, చింతల బయ్యారం, ఎల్చిరెడ్డిపల్లి, సీతారామపురం గ్రామాల్లో సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. ఏడూళ్ల బయ్యారం బిసి రాయగూడెం మధ్య రహదారి నిమిత్తం మంజూరైన రూ.2.20 కోట్ల బిటి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి పల్లెలు పట్టుకొమ్మలని, పల్లె ప్రగతే దేశప్రగతని ఆయన అన్నారు మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆడపడుచులకు దసరా కానుకలు అందజేశారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవానికి న్యాయం జరుగుతుందని, అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతాయని అన్నారు. ఆడ పడుచులకు, యువతకు, రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరికి సమస్య వచ్చినా తనను స్వయంగా సంప్రదించాలన్నారు. ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్డులో లక్షా 20వేల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను బాధితులకు అందజేశారు. గొట్టెల గ్రామానికి చెందిన కొమరం యశోద దశదిన కర్మకు హజరై బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్య కారణంతో బాధపడుతున్న పొట్లపల్లి గ్రామానికి చెందిన బడే కృష్ణను, తోలెం రాజేశ్వరిలను కలుసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలో నీటి సరఫరా సహాయకుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొని వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామకృష్ణ, ఆర్ఐ బాలకృష్ణ, ఇంజనీర్ అధికారులు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు గొడిశాల రామనాధం, మాజీ ప్రజాప్రతినిధులు తోలెం కళ్యాణి, ఈసం భవతి, కొరసా కృష్ణం రాజు, హరీష్, నిట్టా వెంకటేశ్వర్లు, కస్తూరి లింగయ్య, సీనియర్ నాయకుల ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి, వెంకటరెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొర్స ఆనంద్, తోలెం ఆర్జున్, మధుసూదన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మహిళా కార్యకర్తలు మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర యోగా పోటీలకు ఎంపికైన మరిపెడ విద్యార్థులు

*మరిపెడ,అక్టోబర్3,ప్రభాతవార్త:*




రాష్ట్ర యోగా పోటీలకు సబ్‌జూనియర్ విభాగంలో మరిపెడ విద్యార్థులు లోకేష్, ఆఫ్రిద్‌లు ఎంపికైనట్లు మరిపెడ జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాద్యాయులు అనంతరావు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఆగస్టు 25న మహబూబాబాద్ జిల్లాలో జరిగిన జిల్లాస్థాయి యోగా పోటీల్లో మరిపెడ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 4,5తేదీల్లో పటాన్‌చెరువు, సంగారెడ్డిలో జరుగబోయే పోటీలకు విద్యార్థులు హాజరవనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు రాజకుమారి, ఉపాధ్యాయ కార్యదర్శి రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం జనార్ధనాచారి, దేవ్లా, శ్రీశైలం, నెహ్రు, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్‌రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదబేగం, సురేష్, బాబురావు, అనిత, సుధ, మంజుశ్రీ, పద్మలు సదరు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో విజయం సాదించాలని ఆకాంక్షించారు.

## పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షునిగా సంకా బద్రినారాయణ

*మహబూబాబాద్,అక్టోబర్3,ప్రభాతవార్త:*




పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షునిగా మూడవసారి సంకా బద్రినారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక బాలాజీ గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా మిర్యాల సతీష్‌రెడ్డితో పాటు 45మంది ఉపాద్యాయులు జిల్లా కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. అనంతరం జరిగిన సమావేశంలో సంకా బద్రినారాయణ మాట్లాడుతూ జిల్లాశాఖ అధ్యక్షునిగా ఎన్నుకున్నందున ఉపాద్యాయులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో సంఘం పటిష్టతకు కృషిచేస్తానని, ప్రాథమిక సభ్యులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల సాధనకై ఎల్లవేళలా కృషిచేస్తానన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపెన్ విధానాన్ని పునరుద్దరించడానికి తనవంతు ప్రయత్నం చేస్తానన్నారు. ఈ సమావేశంలో ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు రాంజీనాయక్, సుజాత, మురళీదరస్వామి, గీత, వెంకటరెడ్డి, హల్య, మహమూద్‌అలీ, కనకయ్య, వెంకన్న, లక్ష్మారెడ్డి, భవాని, ప్రవీణ్, శంకర్, నాగరాజు, కౌసల్య, శేఖర్, అశోక్, వీరన్న, భోజన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మేగా జాబ్‌మేళా

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

*బయ్యారం,అక్టోబర్3,ప్రభాతవార్త:*




పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 8న మెగా జాబ్‌మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. గురువారం సంబందిత పోస్టర్‌లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువత కోసం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. చాలా కంపెనీలతో జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలోని పలు మండలాల్లో మెగా జాబ్‌మేళా ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు.

## వర్గపోరాటాలే లక్ష్యంగా పోరాటాలు సాగించాలి

*గార్ల, అక్టోబర్3 ప్రభాతవార్త:*

వర్గపోరాటాలే లక్ష్యంగా సిపిఎం శ్రేణులు క్షేత్రస్థాయిలో పోరాటాలు సాగించాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. ముల్కనూరు గ్రామశాఖ మహసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిజెపి నరేంద్రమోడి కేంద్రంలో అధికారంలోకి వచ్చాకనే వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు నల్లచట్టాలను తీసుకరావడం జరిగిందన్నారు.

### నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

ఇల్లెందు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :

వినియోగదారులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై సుభాష్‌నగర్‌లోని కరెంట్ ఆఫీస్ వద్ద ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు సదస్సు జరుగుతుందని ఆ శాఖ డిఈ రంగస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసు మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పులపై వివరిస్తారన్నారు. అదేవిధంగా వాడకానికి కంటే హెచ్చు మొత్తంలో బిల్లు, కేటగిరి మార్పు, సర్వీసు రద్దు, విద్యుత్ పునరుద్ధరణ, ట్రాన్స్‌ఫార్మర్ మార్చడం, వోల్టేజి హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల తదితరాలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరిస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



*టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 03:*

టేకులపల్లి మండలంలోని టేకులపల్లి బ్రహ్మంగారి వీధి, గోల్యతండా పంచాయతీ రామాలయం, బోడు, కోయగూడెం, పెగళ్ళపాడు,పంచాయతీలోని గ్రామాల్లో దేవి నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక మండపాల్లో మేళాతాళాలతో ఉరేగింపుగా తిసుకొచ్చి ప్రతిష్టించారు.తొలి రోజు అమ్మవారిని బాల త్రిపుర సుందరీదేవి అవతారంలో అలంకరించారు.టేకులపల్లి మండల కేంద్రంలోని బ్రహ్మంగారి వీధిలోని బీఎంఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో భారీ సెట్టింగ్ వేసి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు.తొలి రోజు మహిళలు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.టేకులపల్లి మండల కేంద్రంలో ని బ్రహ్మంగారి వీధిలోని బీఎంఆర్ఎస్ యూత్ దేవీ నవరాత్రుల కమీటి సభ్యులు రావురి సతీష్, తౌడోజు మణికంఠ, తౌడోజు గోకుల్(టింకు),ఉన్నం అనుదీప్,బొడ్డుపల్లి బ్రహ్మాచారి,మోకళ్ళ సునిల్, రాయల సంపత్,భూక్య అనిల్, టీ సాయి రవీంద్రచారి పాల్గొన్నారు.

## హామిలను అమలు చేయాలి

**-సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

*కురవి,అక్టోబర్3,ప్రభాతవార్త:*

గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలన్నింటిని వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని బలపాల గ్రామంలో ఏర్పాటు చేసిన మహాసభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారెంటిలు అమలుకు నోచుకోలేదన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని వాటికి వ్యతిరేకంగా ఈ నెల 15 నుండి నవంబర్ 15వరకు విస్తృత పోరాటాలు నిర్వహించాలన్నారు. బలపాల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తీర్మానాలు చేసి గ్రామ అభివృద్ధి కోసం భవిష్యత్తు పోరాటాలకు మహాసభ నాంధి కావాలని ప్రజాపోరాటాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా పిట్టల వెంకన్నను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాజు, లాలయ్య, మలేడి కోటయ్య, కృష్ణయ్య, మోహన్‌రావు, దర్గయ్య, సుభద్ర, మల్లయ్య, కృష్ణ, శ్రీనివాస్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూం ఇండ్ల సమస్యలు పరిష్కరించాలి

*కురవి,అక్టోబర్3,ప్రభాతవార్త:*

డబుల్‌బెడ్‌రూం ఇండ్ల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నాయకులు గంధసిరి శ్రీనివాస్, కట్ల కృష్ణయ్యలు కోరారు. గురువారం సంబందిత వినతిపత్రాన్ని ఎంపిడివోకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో కాంట్రాక్టర్ అవినీతికి పాల్పడి నాసిరకంగా నిర్మించారని కనీస సౌకార్యలైన రోడ్లు, సైడ్ కాలువలు, విద్యుత్, ఇంటినెంబర్లు లేవన్నారు. దీంతో డబుల్‌బెడ్ రూం ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్తిని వీరభద్రం, బాబు, వీరన్న, నరేష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.




# ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## నవ రాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



*ఇల్లెందు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :*

దసరా పండుగ సందర్భంగా పట్టణంలోని 10, 11, 18వ, వార్డుల్లోని ఉత్సవ కమిటీలు నిర్వహించిన అమ్మవారి పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే దంపతులు కోరం కనకయ్య, కోరం లక్ష్మి పాల్గొని గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో ప్రజలుందరూ సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు విజయదశమిని సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిగళ్ళ మాధవరావు, మడుగు సాంబమూర్తి, జానీపాష, డానియేల్, జాఫర్, మండల రాము,బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాసరావు, తాటి భిక్షం, ఆముదాల ప్రసాద్, రాంబాబు, జనగం కోటేశ్వరరావు, జెకె శ్రీను, పడిదల నవీన్, బాబా, హరినాథ్, చోటు, సమంత్, నిరంజన్, శివ, సతీష్ తదితరులున్నారు.

## ప్రతి కుటుంబానికి స్మార్ట్ కార్డు ఇవ్వడమే లక్ష్యం..ఎమ్మెల్యే కోరం



*ఇల్లెందు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :*

పేద, మధ్య, ధనిక అనే తేడాలేకుండా ప్రతి కుటుంబానికి యూనిక్ నంబర్‌తో స్మార్ట్ కార్డులను ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. పట్టణంని 22వ, వార్డులో స్మార్ట్ కార్డు జారీ చేసేందుకు గురువారం కుటుంబ సభ్యుల వివరాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో 238 చోట్ల ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ చేపట్టిందన్నారు. నేటి నుండి ఏడవ తేది వరకు ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించాలని తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాల నమోదు, మార్పులు, చేర్పుల విషయంలో జగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ జానీపాషా, స్పెషల్ ఆఫీసర్ కాశయ్య, కమీషనర్ యాదగిరి, మేనేజర్ అంకుషావలి, కౌన్సిలర్‌లు అంకెపాక నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ డానియేల్, ముడుగు సాంబమూర్తి, చిల్లా శ్రీనివాసరావు, మండల రాము, పడిదల నవీన్, హరినాథ్, పలువురు రెవెన్యూ, ముని ్సపల్ సిబ్బంది తదితరులున్నారు.

## కొలువుదీరిన దుర్గామాత అమ్మవారు

*కురవి,అక్టోబర్3,ప్రభాతవార్త:*

దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో దుర్గామాత అమ్మవారు కొలువుదీరారు. ఆలయ ఈవో, సిబ్బంది అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేశారు. గణపతి పూజ, కలిశస్థాపన, మండపారాధన, కార్యక్రమాలు నిర్వహించారు.

# మద్యం సేవించి వాహనాలు నడుపరాదు

**-పత్రాలు లేని వాహనాల సీజ్**

**-రూరల్ సిఐ సర్వయ్య**



*మహబూబాబాద్,అక్టోబర్3,(ప్రభాతవార్త):*

మద్యం సేవించి వాహనాలు నడుపరాదని మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య అన్నారు. జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు గురువారం మున్సిపాలిటి పరిధిలోని జమాండ్లపల్లి గ్రామంలో వాహన తనిఖీలు చేపట్టారు. నెంబర్‌ప్లేట్, హెల్మెట్ లేని పలు వాహనాలను సీజ్ చేశారు. వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనాలు నడుపాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే సమయంలో జరిగే ప్రమాదంలో తీవ్ర గాయాలతోపాటు మరణించే ప్రమాధం కూడా ఉందన్నారు. హెల్మెట్ ధరించి ఉంటే తమ నిండు ప్రాణాన్ని కాపాడుకోవచ్చన్నారు. హెల్మెట్ ధరించి తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని వారు సూచించారు. ఈ తనిఖీల్లో రూరల్ ఎస్సై దీపిక, కేసముద్రం ఎస్సై మురళి, ప్రొబిషనరీ ఎస్సై కోటేశ్వర్‌రావు, కేసముద్రం, కురవి పోలీస్ స్టేషన్‌ల సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

*మరిపెడ,అక్టోబర్3,(ప్రభాతవార్త):*



సిపిఎం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేయాలని సిపిఎం జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు అలువాల వీరయ్య పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని తాళ్లఊకల్ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో పుల్లూరి దేవయ్యను సిపిఎం గ్రామశాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తగా వామపక్షాలకు ఆధరణ లభిస్తుందని కమ్యూనిస్టు దైశాలైన క్యూబా, చైనా, వియత్నం, ఉత్తర కొరియా, లావోస్, శ్రీలంక దేశాలలో ప్రజలు కమ్యూనిస్టులవైపు మొగ్గచూపుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో స్పష్టంగా వైఫల్యం కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాణాల రాజన్న, లక్ష్మారెడ్డి, దేవయ్య, పద్మ, లచ్చయ్య, రాములు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ వేడుక



*బయ్యారం,అక్టోబర్3,(ప్రభాతవార్త):*

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ రాజు అన్నారు. బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా గురువారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి కళాశాల ఆవరణలో ఉంచి వాటి చుట్టూ చేరి బతుకమ్మ పాటలు పాడుతూ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ కె.సంతోష్, అధ్యాపకురాళ్ల స్నేహ, సరిత, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లు మృతి తీరని లోటు

*కామేపల్లి, అక్టోబర్ 3 (ప్రభాతవార్త):*

మండల కేంద్రమైన కామేపల్లికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు కొమ్ము వెంకటేశ్వర్లు మృతి తీరని లోటని సీపీఐ మండల కార్యదర్శి పు చ్చకాయల వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా నాయకురాలు ఏపూరి లతాదేవి, సీనియర్ నాయకులు బండి శ్రీను, కేశగాని తిరపతయ్యలు పేర్కొన్నారు.గురువారం అకాల మృతి చెందిన కొమ్ము వెంకటేశ్వర్లు మృతదేహంకు నివాళులర్పించారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.వెంకటేశ్వర్లు మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అమిరిబోయిన తిరపయ్య, మొయిద్దీన్, కేశగాని నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధనలక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారు



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 03 (ప్రభాతవార్త):*

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు గురువారం భక్తులకు శ్రీ ధనలక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అదే విధంగా గుర్రాలచెరువు గ్రామ సమీపంలో వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ ఆలయం వద్ద, రామాలయం వద్ద, వేదాంతపురం అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ వనదుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి దేవాలయంలో, గుర్రాలచెరువు సమీప కనకదుర్గమ్మ ఆలయంలో, జంగారెడ్డిగూడెం రోడ్‌లోని కనకదుర్గమ్మ ఆలయం, శిరిడి సాయిబాబ దేవాలయాల్లో పలు రూపాల్లో అమ్మవార్లు భక్తులకు దర్శనమివ్వగా ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం బతుకమ్మ ఆట పాటలతో మహిళలు అలరించారు.

## జన్నారపు భద్రమ్మకు నివాళులర్పించిన రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి



*కామేపల్లి, అక్టోబర్ 3 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జన్నారపు లింగయ్య తల్లి జన్నారపు భద్రమ్మ దశదిన కార్యక్రమానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు,మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్‌బాబులు గురువారం హాజరై భద్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## గాంధీ బొమ్మ సెంటర్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

*దమ్మపేట,ఏజెన్సీ, అక్టోబర్,3,(ప్రభాతవార్త)*



:మండల కేంద్రంలోని గాంధీబొమ్మ సెంటర్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను గురువారం ఘనంగా ప్రారంభించారు.దశర ఉత్సవాలలో భాగంగా గురువారం మంగళ వాయిద్యాలు, మంగళతోరణాలు వేదపండితుల మంత్రోచ్ఛారణతో అమ్మవారి విగ్రహన్ని ప్రతిష్ఠించారు.అనంతరం అమ్మవారికి కుంకుమ పూజా,అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు.గురువారం 3 తేది నుంచి ప్రారంభించిన ఉత్సవాలు శనివారం 12 తేది వరకు నిర్వహించనున్నారు.ఈ నవరాత్రుల్లో అమ్మవారు తొమ్మిది రోజులపాటు వివిధ అవతారాల్లో దర్శనమిస్తు ఉంటారు.మొదటి రోజు శ్రీబాలత్రిపురసుందరి,రెండవ రోజు శ్రీ గాయత్రి దేవి,మూడవ రోజు శ్రీ అన్నపూర్ణాదేవి,నాలుగోవ రోజు శ్రీ అలీతా త్రిపురసుందరిదేవి,ఐదవ రోజు శ్రీ మహాచండి దేవి,ఆరవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి,ఏడవ రోజు శ్రీ సరస్వతి దేవి,ఏనిమిదవ రోజు శ్రీ దుర్గాదేవి,తొమ్మిదవ రోజు శ్రీ మహిషాసురమర్ధినిదేవి,చివరి రోజు శ్రీ రాజరాజేశ్వరిదేవి అలంకారాలలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.ప్రతి రోజు ఉదయం,సాయంత్రం నిర్వహిచే పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొనవలసిందిగా కమిటి సభ్యులు కోరారు.పూజ అనంతరం వివిధ కళకారులతో భక్తిరస కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతందని భక్తులు ఈ కార్యక్రమాలలో పాల్గోనవలసిందిగా కమిటి సభ్యులు తెలిపారు.

## కొడిశలగూడెంలో సిపిఎం శాఖా మహాసభ



*దమ్మపేట, అక్టోబర్ 3 (ప్రభాతవార్త):*

మండల పరిధిలోని కొడిశలగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ శాఖా గ్రామ సభ నిర్వహించారు. కూరం సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో జెండా ఆవిష్కరణ చేసి కామ్రేడ్ సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏచూరి ఆశయ సాధనకు మనమందరం కృషిచేయాలన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి వాటిని తుంగలో తొక్కి పాలన సాగిస్తుందని వెంటనే హామీలు అమలు చేయాలని లేకుంటే ప్రభుత్వ మెడలు వంచైనా హామీలు అమలుచేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డా లక్ష్మినారాయణ, మొరంపూడి శ్రీనివాసరావు, పెనుబల్లి నానారావు, కోరం నాగబాబు, లెనిన్, సీతమ్మ, వెంకటమ్మ, బాలరాజు, వెంకటేశ్వర్రావు, ముత్యాలరావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శైలపుత్రి అలంకారంలో అమ్మవారు

*వేములవాడ, (ప్రభాతవార్త)*

శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో దేవీ నవరాత్రుత్సవాల్లో భాగంగా ఆలయంలో ఉదయం నుంచి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. మొదటి రోజు గురువారం శైలపుత్రి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయంలో అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. దేవీ నవరాత్రుత్సవాల్లో భాగంగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని కుంకుమ పూజలు చేసుకున్నారు.

## .కోట మైసమ్మ జాతర ఆహ్వాన పత్రిక ఎమ్మెల్యేకు అందజేత



కారేపల్లి, అక్టోబర్ 3,, (ప్రభాతవార్త) :
సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దసరా రోజున ప్రారంభమైన జాతర ఆహ్వాన పత్రికను వైరా శాసన సభ్యులు మాలోత్ రామదాసు నాయక్ గురువారం ఎండోమెంట్ ఈవోకే వేణుగోపాలాచార్యులు పగడాల మోహన్‌కృష్ణలు అందజేశారు. నవరాత్రి ఉత్సవాలు జాతరకు హాజరు కావాల్సిందిగా ఎమ్మెల్యేని కోరారు. జాతర సంబందించి ఏర్పాట్ల విషయంలో తగు సూచనలు, సలహాలు ఇవ్వాల్సిందిగా కోరారు. త్వరలోనే అధికారులతో ప్రత్యేక సమావేశం జరిగేలా ఏర్పాట్లు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని దేవాదాయ శాఖ సిబ్బందిని ఎమ్మెల్యే కోరారు.

## పెద్దమ్మతల్లి దేవాలయంలో శరన్నవరాత్రులు పూజలు



కారేపల్లి,అక్టోబర్ 3, ప్రభాతవార్త
మండల కేంద్రమైన కారేపల్లిలో పెద్దమ్మతల్లి దేవాలయంలో గురువారం శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైయ్యాయి. దుర్గమ్మతల్లి నవరాత్రుల పూజలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు 10రోజులకు చీరలు పూజ సామాగ్రిని అమ్మవారి మాల ధరించిన భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు, మైనార్టీ నాయకులు ఎండి యాకూబ్ ఆలీ, ఎస్సీ సెల్ నాయకులు తోగర శ్రీను, ముదిరాజు కుల పెద్దమనిషి తురక రాంబాబు, ఆలయ కమిటీ చైర్మన్ తురక నారాయణ, కోశాధికారి పెర్ని వెంకటేశ్వర్లు, ఇమ్మడి సీతారాములు, చెవుల లక్ష్మీ, నారాయణ, కోటి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుబిక్షంగా ఉండాలని పూజలు

కారేపల్లి,అక్టోబర్ 3, ప్రభాతవార్త :
వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సుభిక్షంగా ఉండాలని కోరుతూ మండల పరిధిలోని బొక్కలతండా గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఏర్పాటు చేసిన మండపంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు హట్కార్ రాంబాబు గురువారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ.... నిరంతరం ప్రజాసేవకై పరితపించే వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ నాయకత్వంలో మండల అభివృద్ధి చెందుతుందన్నారు. భవిష్యత్తులో సైతం మరిన్నీ ఉన్నత పదవులు కైవసం చేసుకుంటారని, నిరంతరం ప్రజా ఆశీర్వాదాలు ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల కాంగ్రెస్ కుమార్‌నాయక్, బానోత్ హత్తిరాం, మాలోత్ రూప్లా, హాట్కార్ లక్ష్మణ్, మాలోత్ మోహన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.



## కోదండ రామాలయంలో విష్ణు సహస్రనామ పారాయణం



వైరా, అక్టోబర్03,ప్రభాతవార్త:
శ్రీదేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శ్రీకోదండ రామాలయంలో మొదటి రోజు అమ్మవారు శ్రీబాలాత్రిపుర సుందరీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నూకల అన్నపూర్ణ ఆధ్వర్యంలో శ్రీసాయి వాసవి మహిళా భజన బృందం వికాస తరంగిణి భక్తులచే లలిత, విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. ప్రతిరోజు 5.30 గంటల నుండి 6.30 గంటల వరకు లలిత సహస్రనామ పారాయణం రామాలయంలో ఉంటుందని నవరాత్రుల పూజా కార్యక్రమాలు శ్రీరంగుబట్ల ప్రసాద్‌శర్మ, బ్రహ్మశ్రీ తాటికొండల ఆదిత్య అనంతరామశర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

## నవరాత్రులు ప్రారంభం జాతరకు విస్తృతమైన ఏర్పాట్లు చైర్మన్



కారేపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త :
సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి పంచాయితీలో గల శ్రీ కోటమైసమ్మ దేవాలయ ప్రాంగణంలో దసరా ఉత్సవాల సందర్భంగా కోటమైసమ్మ ఏర్పాట్లు ముమ్మరంగా జాతర జరుగుతున్నాయి. ఖమ్మం, భద్రాద్రి జిల్లాలో 2వ అతిపెద్ద జాతరగా చెప్పుకునే ఈ జాతర మరికొద్దిరోజుల్లో భక్తులను కునువిందు చేయనుంది. కొలిచినవారికి కొంగుబంగారమై భక్తులు తలచిన కోర్కెలు తీర్చే తల్లిగా ఆలయ ప్రాంగణంలో గురువారం శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైయ్యాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. కోటమైసమ్మ అమ్మవారి జాతర ఈ నెల 12వ తేది విజయదశమి నాడు ప్రారంభమై 5రోజుల పాటు నిర్విరామంగా కొనసాగుతుంది. అయితే ఆలయ కమిటీ వారు 5వారు రోజులుగా సంబంధించి జరిగే జాతర ఏర్పాట్లను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఇతర జిల్లాల సమీప గ్రామాల నుండి ఈ జాతరకు లక్ష మందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. వాహన పూజలకు ఇక్కడ చాలా ప్రసిద్ది. ఈ ప్రాంతంలో నూతన వాహనాలు కొనుగోలు చేసిన యజమానులు కుటుంబ సమేతంగా ఇక్కడికి వచ్చి వాహన పూజలు జరుపుకుంటారు. అలరింపచేయనున్న వినోదం జాతరను పురస్కరించుకుని ప్రతి ఏడాది ఇక్కడ చిన్నా పెద్దలకు ప్రత్యేక వినోద వాతావరణం నెలకొంటుంది. జాతరకు వచ్చే ప్రజలకు వినోద కార్యక్రమాలు అందించే క్రమంలో రంగుల రాట్నాలు, ఇతర వినోద యంత్రాలు విశేషంగా ఆకట్టుకుంటాయి. కోలంబస్, సలంబర్, మినీ ట్రైన్, బ్రేక్ డ్యాన్స్ కోలంబో, వంటి ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకునే విధంగా ఉంటాయి. ఆలయ ప్రాంగణంలో కొలువైన దేవతామూర్తులు శ్రీ కోటమైసమ్మ ఆలయ ప్రాంగణంలో ఆకర్షణగా నిలుస్తాయి. పంచముఖ ఆంజనేయస్వామి, కైలాసనాథుడు, విఘ్నేశ్వరస్వామి, సరస్వతి అమనమవారు తదితర దేవతామూర్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఏర్పాట్లున్న పనులు పూర్తికావస్తున్నాయి. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు జరగకుండా తాత్కాలిక స్నానపు గదులు, మరుగుదొడ్ల ఏర్పాట్లు జరిగాయి. అదే విధంగా విద్యుత్, నీరు ఇతర మౌలిక సదుపాయాలను దేవాదాయ శాఖ మౌలిక వసతులు కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా అనంతరామయ్య ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావు మాట్లాడుతూ.... జాతరకు వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు జరగకుండా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది సహకారాన్ని తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బంది జరగకుండా త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. అత్యవర వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## వైరాలో నేత్రదానం



వైరా, అక్టోబర్03,ప్రభాతవార్త:
తెలుగుదేశం పార్టీ సీనియర్ సభ్యులు ఆర్యవైశ్య సంఘం మండల నాయకులు రాయల నారాయణరావు(47) గుండెపోటుతో ఆకస్మికంగా గురువారం ఉదయం 6గంటలకు మృతి చెందారు. నారాయణరావు నేత్రాలను వైరాలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మం నేత్రనిధికి దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం నేత్రనిధి వైద్యులు నారాయణరావు నేత్రాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో రాయల నాగేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, మిట్టపల్లి రాఘవరావు, మిట్టపల్లి నాగి, మిట్టపల్లి కిరణ్‌కుమార్, వజినేపల్లి చక్రవర్తి, పెనుగొండ ఉపేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీషిరిడి సాయిబాబా మందిరంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



వైరా, అక్టోబర్03,ప్రభాతవార్త:
వైరా శ్రీషిరిడి సాయిబాబా మందిరంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మందిర ప్రాంగణంలో ఆకర్షణీయంగా మండపం తయారు చేసి దుర్గామాత ఉతసనవ విగ్రహాన్ని ప్రతిష్టించారు. కలశ స్థాపన లక్ష్మీగణపతి హోమంతో మందిరంలో కార్యక్రమాలు ప్రారంభించారు. అమ్మవారు ఒక్కరోజు ఒక్కో అవతారంలో 9 రోజులు భక్తులకు దర్శనం ఇస్తారు. మొదటి రోజు గురువారం ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి రోజున అమ్మవారు శ్రీబాలాత్రిపుర సుందరీదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మొదటి రోజు పూజా కార్యక్రమాల్లో అమ్మవారి విగ్రహదాతలు అయిన మాదినేని దుర్గాప్రసాద్, సునీత స్వామి దంపతులు రంగా సత్యనారాయణ, వాసవి స్వామి దంపతులు పీటల మీద కూర్చొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం దంపతులచే బ్రహ్మశ్రీ రంగుభట్ల ప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో కలశ స్థాపన లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. ప్రతి ఏటా దసరా సందర్భంగా మందిరంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ప్రసాద్‌శర్మ తెలియజేశారు. మొదటి రోజు శ్రీబాలాత్రిపుర సుందరిదేవి అమ్మవారిని భక్తులు దర్శించుకొని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. పూజా కార్యక్రమాల్లో పొదిలి కల్పన మాత మందిర కమిటీ అధ్యక్షులు పొడపాటి నాగేశ్వరరావు, మిద్దె చిన్న సుబ్బారావు, నల్లమోతు వెంకటేశ్వరరావు, తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి , చిట్యాల పుల్లయ్య పాల్గొన్నారు.

## అంతర్‌జిల్లా పోటీలకు ఎంపికైన యూనివర్సల్ విద్యార్థులు



తల్లాడ, అక్టోబర్ 03, ప్రభాతవార్త

గత మూడు రోజులుగా ఖమ్మంలో జరిగిన పాఠశాలల జిల్లా స్థాయి క్రీడల పోటీలలో వైరా జోన్ పరిధిలోని యూనివర్సల్ విద్యాలయం నుండి కబడ్డి పోటీలకు ప్రాతినిధ్యం వహించిన డి.హరిదీప్ అంతర్ జిల్లా కబడ్డి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి కబడ్డి పోటీల్లో వైరా జోన్‌కి మొదటి బహుమతి లభించడంతో హరిదీప్ కీలక పాత్ర పోషించాడు. అలాగే జూనియర్ వాలీబాల్ పోటీల్లో యూనివర్సల్ విద్యాలయానికి చెందిన ఎస్. అఖిల్ జిల్లా స్థాయిలో వాలీబాల్ పోటీల్లో వైరా జోన్‌కి మొదటి బహుమతి లభించడానికి కీలకపాత్ర పోషించాడు. అలాగే అథ్లెటిక్స్ నందు 100 మీటర్ల విభాగంలో బ్రౌంజ్ మెడల్ సాధించిన హరిదీప్ తదుపరి జరగబోయే ఇంటర్ డిస్ట్రిక్ కాంపిటీషన్‌కు సెలెక్ట్ ఐనందుకు యూనివర్సల్ విద్యాలయం టికె. ప్రసన్నన్, డైరెక్టర్ మేరీ సోఫియా అభినందించారు. పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఆనందంగా, గర్వంగా ఉందని పాఠశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ యాకూబ్, మోహన్, పీఈటి నాగేశ్వరరావు అన్నారు.

## కామ్రేడ్ నల్లమోతు పిచ్చయ్య పోరాట చరిత్ర అజరామరం - సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



తల్లాడ, అక్టోబర్ 03, ప్రభాతవార్త

కామ్రేడ్ నల్లమోతు పిచ్చయ్య పోరాట చరిత్ర అజరామరం అని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని పినపాక గ్రామంలో నల్లమోతు పిచ్చయ్య 37వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పాల్గొని పిచ్చయ్య స్థూపానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడిగా, బడుగు, బలహీన వర్గాలకు అండగా అనేక సమరశీల పోరాటాలు నిర్వహించారన్నారు. ప్రతి క్షణం ప్రజల పక్షాన నిలబడి మాట్లాడే వ్యక్తిగా చరిత్రలో నిలిచారన్నారు. ఆయన చరిత్ర నేటి యువతకు ఆదర్శంగా కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, తాటి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మద్దోజు శ్రావణ్‌చారి, రైతు సంఘం జిల్లా నాయకులు నల్లమోతు నరసింహారావు, నాయకులు పఠాన్ మదార్‌ఖాన్, తమ్మారపు వెంకటేశ్వర్లు, రాయప్పా, సత్యనారాయణ, పవన్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రులల ఎంగిలిపూల బతుకమ్మ

నాగార్జునసాగర్ 03 ప్రభాతవార్త

హిరెకెర్ రమేష్ జి కౌన్సిలర్ ఆధ్వర్యంలో హిల్ కాలనీ మెయిన్ బజార్ మున్నా కాంప్లెక్స్ వద్ద దేవి శరన్నవరాత్రులలో భాగంగా ఎంగిలిపూల బతుకమ్మను ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో ఆడి పాడి ఎంతో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్‌గౌడ్, నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ నాగరాణి విక్రమ్, మాలే వల్లపురెడ్డి, మంద సంజీవయ్య, వర్తక సంఘం మాజీ అధ్యక్షులు మంచికంటి కిషోర్, హరి, మాయకూటి నాగార్జున, మున్నా, సర్వారెడ్డి, డిపిఓ రామ్మోహన్ రాజు, భూపరాజుల కృష్ణయ్య (కాటు కృష్ణ) సభావత్ వెంకోజీ, లావూరి దేశ్యా నాయక్, అడ్వకేట్ మాయకోటి వినోద్, యోహాన్, మాయకోటి శంకర్, ఈరే కార్ అశోక్, కోలాటం పంతులమ్మ రేణుక, అంగన్‌వాడీ సుధా, శారద, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్య స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



పెనుబల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త

లక్ష్య టాలెంట్ స్కూల్లో ప్రిన్సిపాల్ పాలగాని ఈశ్వర్ ఆధ్వర్యంలో గురువారం కన్నుల పండుగగా నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థినిలు తీరొక్క పూలతో 15 అడుగుల బతుకమ్మను పేర్చి, బతుకు నివ్వమ్మా.. అంటూ పూజలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా బాలికలు సంప్రదాయ వస్త్రాధారణలు ధరించి, బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ, కోలాట నృత్యాలతో ఆడి, పాడి అలరించారు. స్కూల్ ఆవరణలో గౌరి దేవిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మలను వియం. బంజర్ పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యాపకులు, సిబ్బంది, బాలబాలికలు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు ఆరోగ్యంగా ఉండటం కోసం న్యూట్రీగార్డెన్ ఏర్పాటు



తల్లాడ, అక్టోబర్ 03, ప్రభాతవార్త

విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడం కోసం న్యూట్రీగార్డెన్ ఎంతో దోహదపడుతుందని ఎంపిడిఓ యం. చంద్రమౌళి కొనియాడారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఉండటం కోసం వినూత్నంగా ఉపాధి హామీ నిధులతో మండలంలో ఐదు గ్రామాల్లో న్యూట్రీగార్డెన్ ఏర్పాటు చేయడం ద్వారా అందులో ఆకు కూరలు, కాయ గూరలు, కరివేపాకు, బెండకాయ లాంటి పౌష్టికాహార పదార్థాలు అందించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు న్యూట్రీగార్డెన్ ద్వారా ఆహార పదార్థాలు అందించడం జరుగుతుందని, వీటిని జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, వాటిని పంచాయితీ కార్యదర్శులు పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని అన్నారు. తల్లాడ,అన్నారుగూడెం, పినపాక, మిట్టపల్లి గ్రామాల్లో మొదటి విడతగా న్యూట్రీగార్డెన్ ఏర్పాటుకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ కోటయ్య, ఈసి నజీర్, తల్లాడ పంచాయితీ కార్యదర్శి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ ట్రాన్స్‌కో ఎఈకు పితృవియోగం

తల్లాడ, అక్టోబర్ 03, ప్రభాతవార్త

తల్లాడ ట్రాన్స్‌కో ఎఈ ఆనెం రాజేష్‌కు పితృవియోగం కలిగింది. గుంటూరు వాసి తెల్లవారుఝామున ఆంధ్ర ప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా, బొబ్బిలిలో ఆయన తండ్రి ఆనెం శంకరరావు (60) గుండెపోటుతో మృతిచెందగా ఏఈ హుటాహుటీన తరలివెళ్ళారు. దీంతో ట్రాన్స్‌కో సిబ్బంది విషాదంలో ఉన్నారు.






సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## మత్స్యకారులకు ఉచిత చేపపిల్లల పంపిణి పట్ల హర్షం



కల్లూరు, అక్టోబర్ 03, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్య కారులకు దసరా కానుకగా ఉచిత చేపల పంపిణి ప్రకటించడం పట్ల గురువారం కల్లూరు చేపల మార్కెట్ దగ్గర కల్లూరు మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా మత్స్య పరిశ్రమ శాఖ అడాక్ కమిటీ అధ్యక్షుడు మామిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు దసరా కానుకగా ఉచిత చేప పిల్లలు ఇవ్వడం ఎంతో సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ పరిశీలకులు శీలం వేణు, మహిళా అధ్యక్షురాలు లింగాల వాణి, కల్లూరు మండల మత్స్యకారుల సొసైటి అధ్యక్షులు చింతకాయ వెంకటేశ్వరరావు, మాజీ మత్స్య సొసైటి సీనియర్ నాయకులు లింగాల మల్లేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ మత్స్యకారుల సంఘం నాయకులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## అడవి జంతువులను రక్షిద్దాం.. వన్య ప్రాణులను కాపాడుదాం..



కల్లూరు, అక్టోబర్ 03, ప్రభాతవార్త

తల్లాడ రేంజ్ పరిధిలోని తల్లాడ రేంజర్ జి. ఉమా ఆధ్వర్యంలో డిఎఫ్ఓ ఆదేశానుసారం తల్లాడ, తల్లాడ రేంజ్ పరిధిలోని డిఆర్‌ఓలు జి. రామ్‌సింగ్ (కల్లూరు), బానోతు శ్రీను (తల్లాడ), సురేష్ (గట్టుగూడెం), పెనుబల్లి సెక్షన్ ఆఫీసర్ భూక్యా కాలో సమక్షంలో తల్లాడ నుండి వెంకట గిరి, రామచంద్రాపురం, గూడూరు, లోకవరం, పుల్లయ్య బంజర్, కల్లూరు వరకు ద్విచక్ర వాహనాలపై గురువారం మహార్యాలీ నిర్వహించారు. అడవి జంతువులను కాపాడుదాం.. వేటాడే వాళ్ళను శిక్షిద్దాం.. అంటూ ర్యాలీలో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ రేంజర్ పరిధిలోని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## వలసాల మృతి పట్ల కాంగ్రెస్ నాయకుల సంతాపం

కల్లూరు, అక్టోబర్ 03, ప్రభాతవార్త

కల్లూరు పట్టణంలో నివాశముంటున్న వలసాల నరసింహారావు అనారోగ్యంతో మృతిచెందారు. ఈ సందర్భంగా ఆయన పార్థీవదేహాన్ని గురువారం కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ చరవాణి ద్వారా వలసాల కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో నాయకులు ఏనుగు సత్యంబాబు, పెద్దబోయిన శ్రీనివాసరావు, ధరావత్ మోహన్, దేవరపల్లి శ్రీను, పొన్నూరు వెంకటేశ్వరరావు, తోట సుబ్బారావు, షేక్ జానిమియా, కల్లూరు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# కామేపల్లి ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:



కామేపల్లి ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిలుముల రమేష్, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఇబ్రహీం, ఉపాధ్యక్షులుగా మేకల మల్లికార్జున్, సహాయ కార్యదర్శిగా గుండ్ల సుధాకర్, కోశాధికారిగా కొమ్మినేని శివనాగశేషులు ఎన్నికైయ్యారు. గౌరవాధ్యక్షులుగా తెల్లబోయిన రాము, గౌరవ సలహాదారులుగా కోటగిరి రాము ఎన్నికైయ్యారు. మండల పరిధిలోని కొత్తలింగాల ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో ఈ ఎన్నిక నిర్వహించారు. కమిటీ సభ్యులుగా జర్నలిస్టులు రాయల బిక్షమయ్య, చినుముల శ్రీనివాసరావు, బండి గురునాథ్, కొర్ర గోపి లను ఎన్నికైయ్యారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైనప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చిలుముల రమేష్, షేక్ ఇబ్రహీంలు పేర్కొన్నారు. జర్నలిస్టులందరూ సమావేశమై ఏకగ్రీవంగా నూతనంగా ప్రెస్‌క్లబ్ కమిటీని ఎన్నిక చేసినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు





కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

కామేపల్లిలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో గురువారం ప్రారంభమైయ్యాయి. స్థానిక బాలత్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో దేవిని అలంకరించి పూజలు నిర్వహించారు. 9రోజుల పాటు జరిగే ఉత్సవాలలో మొదటి రోజు బాలత్రిపుర సుందరిదేవి అలంకారంతో దర్శనం చేసుకున్నారు. అనంతరం రామకృష్ణాపురం సువర్చల సహిత అభయాంజనేయస్వామి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు కూడా ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మహాదేవికి కుంకుమ పూజలు నిర్వహించారు. అర్చకులు సాయి, రామకృష్ణ, భక్తమండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజి, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్టీయు జిల్లా కార్యవర్గంలో కామేపల్లి మండలానికి సముచిత స్థానం



కామేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

పీఆర్టీయు జిల్లా కార్యవర్గంలో కామేపల్లి మండలానికి సముచిత స్థానం లభించింది. ఖమ్మంలో గురువారం జరిగిన పీఆర్టీయు జిల్లా సర్వసభ్య సమావేశంలో పీఆర్టీయు జిల్లా కార్యవర్గ సభ్యులుగా కామేపల్లి మండలం నుంచి బి.కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులుగా టి.హరిప్రసాద్, కె.వెంకటరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎన్.వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. వారిని మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు పి.రాములు, టి.వెంకన్న, జైజై బా, మురళీధర్‌రెడ్డి, మున్నా, రవి, మాలిక, పవన్ అభినందించారు.

# కుట్టు మిషన్ శిక్షణా కేంద్రంను సద్వినియోగం చేసుకోండి



నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

కుట్టు మిషన్ వృత్తి శిక్షణా కేంద్రంను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి మండల సిపిఎం కార్యాలయం నందు స్థానిక విలేకరులతో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం నందు పైనంపల్లి గ్రామంకు చెందిన మందడపు గోపయ్య, అనసూయమ్మ, నాగుబండి సత్యనారాయణ, రాములమ్మ జ్ఞాపకార్థం నూతనంగా నిర్మించిన మీటింగ్ హాల్‌ను ఈ నెల 4వ తేదీన మాజీ శాసనసభ్యుడు, హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానకేంద్రం బాధ్యులు నంద్యాల నర్సింహరెడ్డి ప్రారంభిస్తారని ఆయన చెప్పారు. అలాగే, ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న మహిళా కుట్టు మిషన్ శిక్షణా కేంద్రంను ఆయన ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ, సిపిఎం జిల్లా నాయకులు బండి రమేష్ హాజరౌతారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నర్సింహరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, రాసాల కనకయ్య, పగిడికత్తుల నాగేవ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి, మారుతి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ రెండుకళ్ళు

కారేపల్లి,అక్టోబర్ 3, ప్రభాతవార్త :

అభివృద్ధి సంక్షేమం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 2కళ్ళు అని వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మాజీ రైతుబంధు మండల అధ్యక్షుడు గుగులోత్ శ్రీను నాయక్ అన్నారు. కారేపల్లి మండలం పాత కమలాపురంలో గురువారం ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో దాదాపు అన్ని హామీలను కాంగ్రెస్ నెరవేరుస్తుందని అన్నారు. మహిళల ఫ్రీ బస్సు రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200ల యూనిట్లలోపు ఉచిత కంరెంటు ఇప్పటికే అమలు చేస్తున్నామన్నారు. రైతులకు రూ. 2లక్షలు రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్‌దే అన్నారు. అదే విధంగా పంట నష్టాలు, పరిహారాలు అందిస్తున్న ప్రభఉత్వం కూడా కాంగ్రెస్ అన్నారు. ప్రతి కుటుంబానికి డిజిటల్ హెల్త్ కార్డులు అందించే ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని, అది కూడా త్వరలోనే పూర్తవుతుందన్నారు. కుల, మత,జాతి, వర్గ, విభేధాలకు అతీతంగా అందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ఏకైక లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

# విజయలో ఘనంగా బతుకమ్మ వేడుక



కొణిజర్ల,అక్టోబర్ 3,, ప్రభాతవార్త :

స్థానిక విజయ ఇంజనీరింగ్ కళాశాలలో 2వ రోజు బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల మహిలా అధ్యాపకుల పర్యవేక్షణలో విద్యార్థులు బతుకమ్మని చాలా గొప్పగా పేర్చి బతుకమ్మ పాట కోలాటాలతో బతుకమ్మ నృత్యాలతో సాంప్రదాయ బద్ధంగా బతకమ్మని కనులపండుగ వేడుకను కళాశాల ఆవరణలో నిర్వహించారు. కళాశాల వైస్ చైర్ పర్సన్ పి విజయలక్ష్మి, విద్యార్థినీలను మహిళా సిబ్బందిని అభినందించారు. వారికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ కళాశాలలో చదువుతున్న, పనిచేస్తున్న ప్రతి ఒక్క ఫ్యామిలికి విజయం చేకూరాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమలో కళాశాల ప్రిన్సిఫాల్ డా॥ చిన్నయ్య, టీం డా॥ శ్రీనివాసరావు, ఏవో ఫరీద్‌బాబా, విడాగాలు అధిపతులు ఫ్యాకల్టీ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# కులవ్యవస్థ నిర్మూలన సమాజం ఏర్పాటే కేవిపిఎస్ లక్ష్యం



నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

కులవ్యవస్ధ నిర్మూలన సమాజం ఏర్పాటే కేవిపిఎస్ లక్ష్యంగా పోరాడుతోందని కేవిపిఎస్ జిల్లా నాయకులు సత్యనారాయణ, పగిడికత్తుల నాగేశ్వరరావు వెల్లడించారు. కేవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు ఆసంఘం మండల కమిటి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ సభ జరిగింది. ఈ సభలో కేవిపిఎస్ జిల్లా నాయకులు సత్యనారాయణ, పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆత్మగౌరవం, సమానత్వం, కులవ్యవస్ధ నిర్మూలన కోసం కేవిపిఎస్ ఉద్యమిస్తోందని వారు చెప్పారు. కేవిపిఎస్ పోరాటాల ఫలితంగా అనేక చట్టాలను ఏర్పడ్డాయని ఆయన చెప్పారు. కేవిపిఎస్ ఉద్యమ పోరాట ఫలితంగానే ఎస్సీ,ఎట్రాసిటీ చట్టాన్ని సాధించుకున్నట్లు వారు చెప్పారు. బిజెపి అధికారం లోకి వచ్చిన తర్వాత దళితుల పైన దాడులు అధికమైనాయని వారు ఆరోపించారు. దళితుల సమస్యల పరిస్కారం కోసం దళితులు అందరూ ఐక్యంగా ఉద్యమించాలని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ నాయకులు సత్యనారాయణ, రామనాథం, మున్నగంటి యాదగిరి, స్టాలిన్, పెద్దపాక భాస్కర్, పెద్దపాక మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రలకు శ్రేష్టమైన త్రాగునీరు అందించేందుకు చర్యలు



నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

ప్రజలకు శ్రేష్టమైన త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మిషన్ భగీరథ ఎస్ఈ సదాశివకుమార్ వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి రైతువేదిక నందు 32 గ్రామాలకు చెందిన నీటి సరఫరా ఆపరేటర్‌లకు శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఎస్ఈ సదాశివకుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో వాటర్ ట్యాంకర్‌లను శుభ్రపర్చాలని, గ్రామాలలో ఉన్న మంచినీటి బోర్‌లను రిపేర్ చేయాలని ఆయన చెప్పారు. ప్రజలకు మంచినీటి సరఫరాకు ఎటువంటి అవాంతరాలు లేకుండా అందించాలని ఆయన సూచించారు. ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మిషన్ భగీరథ ఈఈ డి.పుష్పలత, డిఈ ఓంప్రకాష్, స్థానిక ఎంపిడివో యం.యర్రయ్య, యంపివో సిహెచ్.శివ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్‌ప్రాజెక్టు కట్టుదిట్టంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

### ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ సర్వేపూర్తి చేయాలి

### ఫ్యామిలీ డిజిటల్ సర్వేపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**

ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పైలెట్ ప్రాజెక్టు సర్వే కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. గురువారం ఖమ్మం నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో ఖమ్మం నియోజకవర్గ పరిధిలో ఫ్యామిలీ డిజిటల్ సర్వే నిర్వహణపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఖమ్మంఅసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి ఖమ్మంనగరంలో 54వ డివిజన్ రఘునాథపాలెం మండలం లోని జిపిరాములు తండాలో సర్వే పకడ్బందీగా నిర్వహించాలని, దీనికోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2 ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 5 అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి10 ప్రాంతాల్లో సర్వే ప్రారంభించామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో 1 పట్టణ ప్రాంత, 1 గ్రామీణప్రాంతం ఎంపిక చేసుకున్నామని పాలేరు నియోజకవర్గం పరిధిలో మాత్రమే 2 గ్రామీణ ప్రాంతాల్లో సర్వే జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇంటింటికి తిరుగుతూ కుటుంబాల వివరాలు సేకరించాలన్నారు. ఈ వివరాల ద్వారా ప్రత్యేక ఐడితో కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్‌కార్డు అందించనున్నట్లు ఒక కుటుంబానికి ఒక ఐడితో పాటు, ప్రతి కుటుంబ సభ్యునికి ఒక ఐడి కేటాయింపు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అందించే వివిధ పథకాలు అర్హులైన లబ్దిదారులకు సరైన సమయంలో అందించేందుకు ఈ కార్డులు ఉపయోగపడతాయని కలెక్టర్ అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో ముందస్తుగా ఆఫ్‌లైన్ ద్వారా వివరాలు సేకరిస్తున్నామని, వీటిని ప్రతిరోజు కంప్యూటర్‌లో భద్రపరిచి హైదరాబాద్‌కు ఏరోజుకారోజు వివరాలు అందజేస్తామన్నారు. రేషన్‌కార్డుల జారికి, ఫ్యామిలీ డిజిటల్ సర్వకు సంబంధం లేదని, ప్రతి కుటుంబాన్ని సర్వే చేస్తామన్నారు. ఈ సమీక్షలో ఖమ్మం అర్బన్, రఘునాధపాలెం తహాశీల్దార్లు, సిహెచ్‌స్వామి, లూథర్ విల్సన్, ఖమ్మంనగర పాలక సంస్థ కమీషనర్ సంపత్ కుమార్, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి భద్రాద్రి దేవస్థానంతో శరన్నవరాత్రోత్సవాలు

### వైభవంగా ప్రారంభమైన శ్రీరామాయణ పారాయణ మహోత్సవములు

### వివరాలను వెల్లడించిన దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో నేటి నుంచి శరన్నవరాత్రోత్సవ ప్రయుక్త విజయదశమి మహోత్సవాలు ప్రారంభమవ్వనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి గురువారం ఒక ప్రకటనలో ద్వారా తెలియజేశారు. దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారు మొదటి రోజు ఆదిలక్ష్మీ అలంకారంలో, రెండవ రోజు సంతానలక్ష్మి, మూడవ రోజు గజలక్ష్మి అలంకారం, నాల్గొవ రోజు ధనలక్ష్మి, ఐదవ రోజు ధాన్యలక్ష్మి, ఆరవ రోజు విజయలక్ష్మి, ఏడవ రోజు ఐశ్వర్యలక్ష్మి, 8వ రోజు వీరలక్ష్మి, 9వ రోజు మహాలక్ష్మి అలంకారాలలో దర్శనమివ్వనున్నట్లు వివరించారు. అదేవిధంగా 12వ తేదీ విజయదశమిని పురస్కరించుకుని భక్త శ్రీరామదాసు నిర్మితమైన దసరా మండపం నందు విజయోత్సవం (శమీపూజ), శ్రీరామలీలా మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున అనేకమంది భక్తులు శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శ్రీలక్ష్మి అమ్మవారికి అభిషేకం, సామూహిక కుంకుమార్చన, శ్రీరామాయణ పారాయణం, సంక్షేమ రామాయణ హవనం, అమ్మవారికి విశేష అలంకారం కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు. గురువారం దేవస్థానంలోని చిత్రకూటమండపంలో శ్రీరామాయణ పారాయణ మహోత్సవములు వైభవంగా ప్రారంభమయ్యాయని తెలియజేశారు. సుమారు 100 మంది వరకు భక్తులు పారాయణంలో పాల్గొన్నారని వారికి భోజనం, వసతి సౌకర్యాలు కల్పించినట్లు తెలియజేశారు.


# ఉపాధ్యాయ పెండింగ్ బిల్లుల సమస్యకు త్వరలోనే పరిష్కారం

### ఉపాధ్యాయులకు 20000పైగా ప్రమోషన్స్ ఇప్పించిన సంఘం

### పిఆర్‌టియు కృషివల్లే పిఎస్‌హెచ్‌ఎంల సిపిఎస్ రద్దు

### మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్





**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

ఉపాధ్యాయులకు సంబంధించి అనేక సమస్యలను పిఆర్టియు పోరాటాల ద్వారా సాధించిందని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. ఆ సంఘం జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశంలో గురువారం ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. పిఆర్‌టియు ఖమ్మం జిల్లా శాఖ ఆద్వర్యంలో ఖమ్మం నూతన భవన ఆవరణలో జిల్లా శాఖ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశాన్ని గురువారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లాలోని 22 మండల పట్టణ శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండలాల జిల్లా, రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఉపాధ్యాయులు హాజరయ్యారు. ముందుగా జిల్ల ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు,సంఘ కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టగా సభ్యులందరు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పిఆర్‌టియు మాజీ ఎమ్మెల్సీ పూలరవీందర్‌మాట్లాడుతూ ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ విధానం, రీగ్రూపింగ్ స్కేల్స్, 010పద్దు ద్వారా జీతాలు, మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్‌కేర్ లీవ్ తదితర సౌకర్యాలు, రాయితీలు ఇప్పించిన ఘన చరిత్ర కలిగిన సంఘం పిఆర్‌టియు అన్నారు. ఈసంవత్సరం పండిట్ పిఇటి ఇతర స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు 20వేలకు పైగా సాధించామని పేర్కొన్నారు. త్వరలోనే ఎస్‌జిటి ఉపాధ్యాయులకు పిఎస్ హెచ్‌ఎం ప్రమోషన్స్, ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులన్నీ త్వరగా క్లీయర్ చేయించే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడతామని సిపిఎస్ రద్దుకు పోరాడతామని పేర్కొన్నారు. కెజిబివి ఉపాధ్యాయులు, గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్‌టియు కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి హరిప్రసాద్, మాసపత్రిక ఎడిటర్ చిత్తలూరి ప్రసాదరావు, వైరా మాజీ జెడ్పిటిసి, పిఆర్‌టియు మాజీ రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు నంబూరి కనకదుర్గ, రాష్ట్రజిల్లా, మండల, కార్యవర్గసభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక**

ఈ మహసభల్లో పిఆర్టియు జిల్లా నూతనకార్యవర్గాన్ని మాజీ ఎమ్మెల్సీ ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా ప్రస్తుతం పనిచేస్తున్న యనమద్ది వెంకటేశ్వర్లు తిరిగి మళ్లీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ప్రకటించగా, అదే విధంగా ప్రస్తుతం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న ఆర్.రంగారావును తిరిగి మళ్లీ నూతన జిల్లా కార్యదర్శిగా పూల రవీందర్ ప్రకటించారు. కాగా పూర్తిస్థాయి కార్యవర్గాన్ని త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపారు.

# భద్రాద్రికి వాసికి దక్కిన అరుదైన గౌరవం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::**



భద్రాచలం పట్టణానికి చెందిన ధరణి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ స్టేట్ ప్రెసిడెంట్ కనగాల చైతన్యకు అరుదైన సేవారత్న అవార్డు వరించింది. ఇటీవల హైద్రాబాద్‌లోని రవీంద్రభారతి కళావేదికలో జరిగిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కమీషన్ అండ్ సోషల్ జస్టిస్ స్టాప్ వయలెన్స్ అగైన్స్ట్ టూ ఉమెన్ అండ్ గల్స్ చైల్డ్ అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఉమెన్స్ సేఫ్టీ వింగ్ డీఎస్పీ శేఖర్‌రెడ్డి, ఎన్‌హెచ్‌ఆర్‌సీఎస్‌జే చైర్‌పర్సన్ డా.జీ.శ్రీనివాస్, ఎన్‌హెచ్‌ఆర్‌సీఎస్‌జే నేషనల్ ప్రెసిడెంట్ డా.ఆకాష్, రిటైర్డ్ ఐఏఎస్ జీ.సుబ్రహ్మణ్యంలు హాజరయ్యారు. ధరణి ఫౌండేషన్‌ను స్థాపించి స్వచ్ఛందంగా ఎటువంటి విరాళాలు సేకరించకుండా ఏజెన్సీలోని ప్రజలకు అనేక సేవలందిస్తున్నందున, ఆమె సేవలను గుర్తించి ఈ అవార్డు అందజేస్తున్నట్లు అతిధులు తెలియజేశారు. అనంతరం కనగాల చైతన్య దంపతులను ఘనంగా శాలువాతో సన్మానించి అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా భద్రాచలం పట్టణ ప్రముఖులు చైతన్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# డిజిటల్ కార్డు రూపకల్పన సర్వే చేయడానికి రానున్న ప్రత్యేక బృందాలు

### -వివరాలు తప్పులు లేకుండా ఉన్నద్ది ఉన్నట్లే ఉండాలి

### -జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలతో పాటు రేషన్, ఆరోగ్యం ఇతర స్వయం ఉపాధి పథకాలు అర్హులైన కుటుంబాలకు నేరుగా అందించడానికి పైలెట్ పద్దతిన అమలు చేస్తున్న డిజిటల్ కార్డు రూపకల్పన సర్వే చేయడానికి వచ్చే బృందానికి కుటుంబసభ్యుల వివరాలు తప్పులు లేకుండా ఉన్నది ఉన్నట్లు ప్రతి ఒక్క కుటుంబసభ్యులు తెలియజేయాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ అన్నారు. గురువారం భద్రాచలంలోని డిజిటల్ ఫ్యామిటీ కార్డు సర్వే కొరకు నాలుగు బృందాలను నియమించడం జరిగిందని, దీనిలో భాగంగా భద్రాచలంలోని వార్డు నెంబర్ 9ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, దీనిలో భాగంగా సర్వే బృందాల పనితీరును ఆయన పరిశీలించి, భద్రాచలంలోని శాంతినగర్‌లో పర్యటించి కుటుంబసభ్యులకు సలహాలు, సూచనలను అందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పకాలు నేరుగా లబ్ధిదారులకు అందించడానికి ఉపయోగపడేలా ఈ కార్డులు రూపొందిస్తున్నామని అన్నారు. కుటుంబసభ్యులు తప్పనిసరిగా కుటుంబంలోని సభ్యుల వివరాలు పిల్లలతో సహా అందించాలని, కుటుంబసభ్యుల గుర్తింపు కోసమే ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని, కుటుంబంలో ఎంతమంది ఉన్నారు, వారి మద్యన ఉన్న సబంధ బాంధవ్యాలు నమోదు చేయాలని, ఎక్కువ వయస్సు కలిగిన మహిళలు కుటుంబ పెద్దగా ఉంటారని, దానితో పాటు ఇతర కుటుంబసభ్యులకు కూడా గుర్తింపు సంఖ్య ఉంటుందని, కుటుంబసభ్యులు వివరాలతో పాటు కొత్తగా కుటుంబంలో వచ్చిన వారు, జన్మించిన పిల్లల వివరాలను పొందుపరచాలని, చనిపోయిన వారి పేర్లు, వివాహం చేసుకుని వెళ్ళిన వారి వివరాలను నమోదు చేయకూడదని అన్నారు. తప్పనిసరిగా కుటుంబసభ్యుల యొక్క పేర్లు స్త్రీ, పురుషుల వివరాలు, పుట్టిన తేదీ, వయస్సు కుటుంబ యజమానితో గల సంబంధం, వారి ఫోన్ నెంబర్‌లు, ఆధార్‌నెంబర్లు, అడ్రస్ సక్రమంగా ఉండాలని అన్నారు. కుటుంబంలోని గ్రూప్ ఫోటో తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ప్రసాద్ పథకం కింద నిర్మాణం చేపట్టబోయే వివిధ నమూనాల రూపింగ్ పనుల వివరాలను ఆయన ఈవో రమాదేవిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అన్నదాన సత్రంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని వరదల సమయంలో వరద నీరు సత్రంలోకి రాకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. భక్తులు ఎంతమంది వచ్చిన సరిపోయే విధంగా అన్నదాన సత్రంలో వసతి కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్‌రావు, ఈవో రమాదేవి, తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



